RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :243 శుక్రవారం , డిసెంబర్ 26, 2025, పేజీలు -20 వెల :5/-



## 370 రద్దుతో కాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు

### గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు

### లక్నో గోమతీ నదీ తీరంలో ప్రేరణాస్థల్ ప్రారంభం

### జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ -మిగతా2లో






## కాంగ్రెస్ పార్టీలోకి వలసల వెల్లువ

●పార్టీ నాయకులతో మంతనాలు రాష్ట్రవ్యాప్తంగా భారీ చేరికలు ఉండబోతున్నాయి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు రోజురోజుకీ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఆకర్షితులైన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరబోతున్నారు. జిల్లా మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో జరుగుతున్న మంతనాలు ఇతర పార్టీవారు సర్పంచులుగా -మిగతాాలో

## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

### మావోయిస్ట్ కీలక నేత గణెశ్ హతం
### మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణెశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు -మిగతా2లో



## ప్రతీ చెరువును పర్యాటక ప్రాంతంలా అభివృద్ధి చేయాలి

### - చెరువుల వద్ద పతంగుల పండుగ నిర్వహించాలి
### - హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రతీ చెరువును ఒక పర్యాటక ప్రాంతంలా అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలిచ్చారు. తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్ల చెరువుల అభివృద్ధి పనులను బుధవారం ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పతంగుల పండుగ నాటికి చెరువులను సిద్ధం చేయాలన్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం పతంగుల పండుగ -మిగతా2లో

## కర్నాటకలో ఘోర బస్సు ప్రమాదం

- ●టూరిస్ట్ బస్సును ఢీకొన్న కంటెయినర్ లారీ
- ●మంటలు చెలరేగడంతో 17మంది బుగ్గి
- ●క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స
- ●రాష్ట్రపతి , ప్రధాని మోడీ సంతాపం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కర్నాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టడంతో బస్సులలో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవరగుండనహళ్లి శివారులో తెల్లవారు 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళు న్న బస్సును లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటెయినర్ లారీ ఢీకొట్టింది. లారీ.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 17 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. చిత్రదుర్గ జిల్లాలోని జాతీయ రహదారి-48పై గోర్లత్తు క్రాస్ వద్ద గురువారం వేకువజామున 2.30 గంటల -మిగతా2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### నిందితులందరినీ పిలిచి విచారించిన సిట్
### పెన్‌డ్రైవ్ డేటా ఆధారంగా ప్రశ్నల వర్షం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ గురువారంతో ముగియనుండటంతో అందిరితో -మిగతా2లో

## వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు

- -ఆ ఇద్దరూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదు
- -కొంతమంత్రి మంత్రులు భూ దందాలతో సంపాదన
- -దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతాం
- -సిఎంగా రేవంత్ భాష పద్దతిగా లేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు . వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. -మిగతా2లో



## పరిపాలనా దక్షత..ఉన్నత విలువలు

●అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత ●101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు. అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే -మిగతా2లో



## నల్గొండ జిల్లా బీజేపీలో భగ్గుమన్న విభేదాలు

### సర్పంచ్‌లకు సన్మానం విషయంలో వివాదం
### పరస్పరం దాడులకు తెగించిన ఇరు వర్గాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నల్గొండ జిల్లాలో బీజేపీ లో విభేదాలు భగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో పార్టీ తరఫున గెలిచిన 17 మంది సర్పంచ్‌లకు సన్మానం చేసే విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. -మిగతా2లో



## నగరంలో విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్‌లు

### తాగి వాహనాలు నడపరాదని పోలీసుల హెచ్చరిక



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు ప్రారంభించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. బుధవారం ప్రారంభమైన ఈ తనిఖీలు డిసెంబర్ 31వ తేదీ వరకు కొనసాగనున్నాయి. వరుసగా రెండోరోజూ తనిఖీలు చేపట్టారు. ఓఆర్ఆర్‌పైనా తనిఖీలకు సిద్ధమయ్యారు. -మిగతా2లో

## బోల్తాపడ్డ విహారయాత్ర స్కూల్ బస్సు

### స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. -2లో



## దేశంలో కొత్తగా మరో నాలుగు పౌరవిమాన సంస్థలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశంలో మరిన్ని విమానయాన సంస్థలను రంగంలోకి దింపడానికి కేంద్ర ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తోంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శంఖ్ ఎయిర్, తెలుగు రాష్ట్రాలకు చెందిన ట్రూజెట్ -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

-మొదటిపేజీ **తరువాయి:** వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణెశిశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పు-లలెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణెలిష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చె÷-లలెల్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం. ÷ాక హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.

# ప్రతీ చెరువును పర్యాటక ప్రాంతంలా అభివృద్ధి చేయాలి

-మొదటిపేజీ **తరువాయి:** సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం పతంగుల పండుగ నిర్వహిస్తున్నదని, ఈ సారి హైడ్రా అభివృద్ధి చేసిన చెరువుల చెంత కూడా ఈ పండుగను జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. చెరువులలోకి నేరుగా మురుగు నీరు చేరకుండా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ద్వారా శుద్ధి జలాలు వచ్చేలా వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇన్‌లెట్లు, ఔట్‌లెట్ల నిర్మాణంతోపాటు పరిసర ప్రాంతాల నుంచి వర్షపు నీరు సులభంగా చెరువులోకి చేరేలా చానల్స్ అభివృద్ధి చేయాలని తెలిపారు. చెరువుల వద్ద భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తాగు నీటి వసతితోపాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

-మొదటిపేజీ **తరువాయి:** అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. శుక్రవారం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్‌డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

# నల్గొండ జిల్లా బీజేపీలో భగ్గుమన్న విభేదాలు

-మొదటిపేజీ **తరువాయి:** దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అదేవిధంగా పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు ఆందోళన విరమించారు.

# నగరంలో విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్‌లు



-మొదటిపేజీ **తరువాయి:** నగరంలో 120 ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు ఉంటాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. బుధవారమే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 304 మందిని పట్టుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 304 మంది వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో నగర వాసులకు పలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, పది వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం పబ్‌లకు వెళ్లే వారు తమ డ్రైవర్లను వెంట తీసుకెళ్లాలని కమిషనర్ తెలిపారు. లేదంటే క్యాబ్ బుక్ చేసుకుని ప్రయాణించాలని సూచించారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా సెలబ్రేషన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# 370 రద్దుతో కాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు

-మొదటిపేజీ **తరువాయి:** గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తి చేశాం అన్నారు. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలుచేశారు. వాజ్‌పేయి హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి బీజం పడింది. 2014 నుంచి గ్రామాల్లో 4 లక్షల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం మరింత పుంజుకుంది. వాజ్‌పేయి హయాంలోనే ఢిల్లీ మెట్రో ప్రారంభమైంది. భవిష్యత్‌లో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా భారత్ మారనుందని అన్నారు. అందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. లక్నోలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. బ్రహ్మోస్ క్షిపణులు లక్నోలోనే తయారవుతున్నాయని అంటూ... మన బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం ప్రపంచమంతా చూసిందని అన్నారు. మొబైల్, ఇంటర్నెట్ వినియోగించే దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం' అని అన్నారు. కాగా, సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో 230 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మితమైన రాష్ట్ర ప్రేరణా స్థల్ జాతీయ స్మారక సముదాయంలో అటల్ బిహారీ వాజ్‌పేయితో పాటు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయల ఆదర్శాలకు అనుగుణంగా వారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనంద్ బెన్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం

-మొదటిపేజీ **తరువాయి:** ప్రమాద సమయంలో బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నారు. చిత్రదుర్గ, తుమకూరు జిల్లాల పరిధిలోని అధికార యంత్రాంగం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి అతివేగం, పొగమంచు కారణమని భావిస్తున్నారు. బస్సుతో పాటు కంటెయినర్ లారీకి కూడా మంటలు వ్యాపించాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్, కో డ్రైవర్ అందులోంచి దూకి తప్పించుకున్నారు. మరికొందరు ప్రయాణికులు అద్దాలను పగులగొట్టి ప్రాణాలు కాపాడుకున్నారు. వారిలో గగన, రక్షిత అనే యువతులు ఉన్నారు. తమ స్నేహితురాలు రష్మి కనిపించడం లేదని వారు కన్నీరుమున్నీరయ్యారు. ప్రయాణికుల్లో కొంతమందికి గాయాలు కావడంతో వారిని సిరా, హిరాయూరు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రయాణికుల్లో కొందరి పేర్లను అధికారులు గుర్తించారు. ఆ వివరాల ప్రకారం.. బస్సులో మంజునాథ్, సంధ్య, శశాంక్, దిలీప్, ప్రీతీశ్వరన్, వి బిందు, కె కవిత, అనిరుధ్ బెనర్జీ, అమృత, కల్పన, ప్రజాపతి, ఎం శశికాంత్, విజయ్ భండారీ, నవ్య, అభిషేక్, హెచ్.కిరణ్‌పాల్, ఎం.కీర్తన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పీఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించనున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది.

# వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు

-మొదటిపేజీ **తరువాయి:** అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపోతే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో కేసీఆర్ మాట్లాడితే మేము ఖండించాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహా బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముడుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# పరిపాలనా దక్షత..ఉన్నత విలువలు

-మొదటిపేజీ **తరువాయి:** ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి వలసల వెల్లువ

-మొదటిపేజీ **తరువాయి:** జిల్లా మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో జరుగుతున్న మంతనాలు ఇతర పార్టీవారు సర్పంచులుగా వార్డు నెంబరుగా మండలాలలో గెలిచిన వారంతా పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. సంక్షేమ పథకాలు, ప్రజా పాలన, అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ వైపే ఇతర పార్టీ నాయకులు ప్రజలు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని స్పష్టమవుతోంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీనే రాష్ట్ర భవిష్యత్తు అని నమ్మి నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని భారీ చేరికలు ఖాయమని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నాయి.

# బోల్తాపడ్డ విహారయాత్ర స్కూల్ బస్సు

-మొదటిపేజీ **తరువాయి:** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా మరికల్ లోని మణికంఠ జూనియర్ కాలేజీకి చెందిన బస్సు విహారయాత్రకు వెళుతుండగా బోల్తా పడింది. హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్లేందుకు కాలేజీకి చెందిన బస్సులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో బాలా నగర్ వద్ద హైదరాబాద్-బెంగళూరు హైవేపై ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# దేశంలో కొత్తగా మరో నాలుగు పౌరవిమాన సంస్థలు

-మొదటిపేజీ **తరువాయి:** దేశంలో మరిన్ని విమానయాన సంస్థలను రంగంలోకి దింపడానికి కేంద్ర ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తోంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శంఖ్ ఎయిర్, తెలుగు రాష్ట్రాలకు చెందిన ట్రూజెట్ సంస్థలకు షెడ్యూల్డ్ విమానాలు నడపడానికి ఎన్‌ఓసీ(నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) జారీ చేసింది. తాజాగా కేరళకు చెందిన అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ సంస్థలకూ కేంద్ర పౌర విమానయానశాఖ నిరభ్యంతర పత్రం జారీచేసింది. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. వచ్చే ఏడాది మొదటి ఆరు నెలల్లో ఈ నాలుగు సంస్థలు తమ సర్వీసులను ప్రారంభించే అవకాశముందని మంత్రి వెల్లడించారు. 'భారత విమానయాన రంగం ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న మార్కెట్లలో ఒకటి. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం మరిన్ని విమానయాన సంస్థలను ప్రోత్సహిస్తోంది. ఉడాన్ పథకం ద్వారా స్టార్ ఎయిర్, ఇండియా వన్ ఎయిర్, ఫ్లై91 వంటి చిన్న విమానయాన సంస్థలు దేశంలో విమాన సర్వీసులు అందించడంలో కీలక భూమిక పోషిస్తున్నాయి. ఈ రంగంలో మరెంతో అభివృద్ధికి అవకాశాలున్నాయి' అని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం(భోగాపురం)లో కొత్త విమానాశ్రయం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో.. అక్కడి నుంచి పనిచేయాలని ట్రూజెట్‌కు సూచించినట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గతంలో హైదరాబాద్ కేంద్రంగా ఈ సంస్థ కార్యకలాపాలు సాగించినా.. తదుపరి సర్వీసులు నిలిచిపోయాయి. మళ్లీ విశాఖ కేంద్రంగా ప్రారంభం కానుంది.

## అటల్ బిహారి వాజపేయి 101వ జయంతి సందర్భంగా హుడా కాలనీలో ఆల్పాహారం పంపిణీ

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 25,

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజపేయి, 101వ జయంతిని పురస్కరించుకుని, కొత్తగా ఏర్పాటు కానున్న మదీనాగూడ డివిజన్ హుడా కాలనీ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఆల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ మదీనాగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్.ఆధ్వర్యంలో, బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్. నిర్వహించారు. హుడా కాలనీ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది ప్రజలు పాల్గొని ఆల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర



నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, సత్యనారాయణ, పాలం శ్రీనివాస్, రాజు యాదవ్, వెంకటేష్ ముదిరాజ్, వినయ్, నర్సింహా యాదవ్, రామ్ మోహన్, శేఖర్, సురేష్ కురుమ,



రామ్ చంద్ర యాదవ్, రామ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అనీల్ తదితరులు హాజరయ్యారు. అలాగే డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# భిక్కనూరులో కుల బహిష్కరణ ఘటన కలకలం

-నాలుగేళ్లుగా వేధింపులుఉ ప్రజావాణిలో బాధితుల ఫిర్యాదు

భిక్కనూరు,డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండల కేంద్రంలో ఒకే కులానికి చెందిన కుటుంబాలపై కుల బహిష్కరణ విధించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.దాదాపు నాలుగు సంవత్సరాలుగాతమను మానసికంగా, సామాజికంగా వేధిస్తున్నారనిబాధితులువాపోతున్నారు.ఈ నేపథ్యంలో ముదాం సిద్ధిరాములు, శ్రీనివాస్, రవి కుటుంబాలు జిల్లాకలెక్టర్‌ను ఆశ్రయించి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం గమనార్హం. తోటి కులస్థులే తమ కుటుంబాలను బహిష్కరించి గ్రామంలో ఒంటరిగా మార్చేశారని బాధితులు ఆరోపించారు. పండుగలు, శుభకార్యాల సమయంలో కూడా తమను దూరంగా పెట్టడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. గ్రామంలో సామాజికంగా కలిసిమెలిసి జీవించే హక్కును కాలరాస్తున్నారనిఆవేదనవ్యక్తంచేశారు.ఇదే కాకుండా, తమ సొంత స్థలంలో కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలోకూడాఅడ్డంకులుసృష్టిస్తూవేధింపులకుపాల్పడుతున్నారనితెలిపారు.నిర్మాణపనులుకొనసాగించకుండాబెదిరింపులుచేస్తున్నారనిఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో తమ కుటుంబాల భద్రతకు భయం నెలకొందని, జీవనోపాధికూడాకష్టతరంగా మారిందని బాధితులు వెల్లడించారు. కుల బహిష్కరణ వంటి అమానుషచర్యలురాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్య సమాజంలో ఇటువంటి ఘటనలకు తావులేకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.తమకున్యాయంచేయడంతోపాటు, గ్రామంలో శాంతియుతవాతావరణంనెలకొనేలాచర్యలుచేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను బాధితులు విజ్ఞప్తి చేశారు.



## ఎన్ఎస్ఎస్ కె ఆర్ ఆర్ కళాశాల విద్యార్థులు శుభ్రతే ఆరోగ్యంగా సర్పంచ్ వేమూరి సత్యనారాయణ

కోదాడ : డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం గురువారం కూడా కొనసాగింది. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ పాల్గొని వాలంటీర్స్ ను ఉత్సాహపరుస్తూ వారితో కలిసి దేవాలయంలో ఉన్న వివిధ అపరిస్కృత సమస్యలతో పాటు దేవాలయం లోపల బయట అలాగే వీధులను స్వచ్ఛందంగా శ్రమదానం చేస్తూ. శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో పాటుగా ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని. ధనుర్మాసం సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు సరైన వసతులు కల్పించడం కోసం దేవాలయ ప్రాంగణాలను శుభ్రం చేయడం, దేవాలయ పరిసరాలను, గ్రామంలోని వీధులను శుభ్రం చేస్తూ, కంప చెట్లను తొలగించడం జరిగిందని . అలాగే ప్రతి ఒక్కరు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని . ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్,



గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు రేవూరి బాబు, కిన్నెర శ్రీను, వీరబోయిన వినోద్ , చెరువుపల్లి శ్రీను, రేవూరి అశోక్, విద్యార్థులు, గ్రామ యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## తొగర్రాయి క్రీస్తు సంఘము ఇండియా చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు







-చర్చి పాస్టర్ మీసాల ఆనందరావు

కోదాడ : డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

క్రిస్మస్ సందర్భంగా గురువారం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో ఉన్నటువంటి క్రీస్తు సంఘము ఇండియా చర్చి పాస్టర్ మీసాల ఆనందరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు వై. వెంకటరత్నం, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం. చిన్న ముత్తయ్య, వై. గురవయ్య, వై. రాము, వై. ఉపేందర్ రావు, సిహెచ్. రవికుమార్, కే. సత్తయ్య, ఎం. రాంబాబు, ఎం. రమేష్, వై. నరేష్, వై. ఏసోబు, వై. వీరబాబు, సిహెచ్. అశోక్, (పిసి) అంజి, తదితరులు సంఘం పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# కొత్త గుడిబండ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





కోదాడ : డిసెంబరు 25

హోలీ గాస్పల్ ఫైర్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక కొత్త గుడిబండ గ్రామంలో క్రిస్మస్ వేడుకలో భాగంగా స్థానిక సంఘ కాపరి పాస్టర్ సైమన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి స్థానిక సంఘస్తులు అందరూ కలిసి కొవ్వొత్తులు వెలిగించి కిక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడిబండ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మందుల నాగయ్య, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇర్ల నరసింహా రెడ్డి, కుక్కడపు సైదులు, వార్డు మెంబర్ సురవరపు వంశీ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోయిల పంగు బిక్షం,పులిబాబు, పులి పున్నయ్య, సోమ పంగు శ్రీను, పులి ప్రవీణ్ మరియు సంఘం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి మాటలు సీఎం పదవికే అవమానం

-ఖానాపూర్ బీఆర్ఎస్ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ధ్వజం

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 25:



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

రాజకీయ సంస్కారం లేని పాలన రాష్ట్రాన్ని బాధ్యతాయుతంగా పాలించమని ప్రజలు అధికారం ఇస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం ప్రతిపక్ష నేతలను అసభ్య పదజాలంతో దూషించడమే పనిగా పెట్టుకున్నారని జాన్సన్ నాయక్ విమర్శించారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని, కానీ రేవంత్ రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి హోదాలో ఉండటం తెలంగాణ సమాజానికే అవమానకరమని వ్యాఖ్యానించారు. వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే రేవంత్ రెడ్డి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని జాన్సన్ నాయక్ ఆరోపించారు. పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేటీఆర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఇది కాంగ్రెస్ బలహీనతను చూపిస్తోందని అన్నారు.

**బహిరంగ క్షమాపణకు డిమాండ్**

తెలంగాణ ఉద్యమంలో మరియు గత పదేళ్ల అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర ఎంతో కీలకమని జాన్సన్ నాయక్ గుర్తు చేశారు. అటువంటి నాయకుడిపై స్థాయి లేని విమర్శలు చేయడం రేవంత్ రెడ్డి అజ్ఞానానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, కేటీఆర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఎలా మెలగాలో రేవంత్ రెడ్డి ఇప్పటికైనా నేర్చుకోవాలని హితవు పలికారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటా

-పత్రికల్లో తప్పుడు రాతలు రాస్తే సహించేది లేదు.
-పత్రికల్లో మీడియాలో తప్పుడు ఆరోపణలు ప్రచురించిన ఐ పత్రిక రిపోర్టర్లకు లీగల్ నోటీసులు.
-జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు,

హుజురాబాద్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)



రాజకీయ పార్టీ నాయకులు కొంతమంది విలేకరులు నాపై కావాలని రాజకీయంగా నన్ను ఇబ్బందులు గురిచేయాలనే ఉద్దేశంతో నాపై, మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం శివారులో గల అంజన టౌన్ షిప్ పైన తప్పుడు ఆరోపణలు రాతలు రాస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఏదైనా చట్టల ద్వారా వారికి సమాధానం చెప్తానని జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు.తన నివాసంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించి రాజేశ్వరావు మాట్లాడుతూ రాజకీయంగా నన్ను ఎదుర్కొనే దమ్ము లేక కొంతమంది ఒక పత్రిక ఒక మీడియా ఛానల్ విలేకరులను ఆసరా తీసుకొని నాపై తప్పుడు రాతలు రాపిస్తున్నారని అన్నారు. అంజన టౌన్ షిప్ పైన తప్పుడు వీడియోలు తప్పుడు రాతలు విలేకరులకు లీగల్ నోటీసులు, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి అనేక రకాలుగా నన్ను ఇబ్బందులు గురిచేస్తూ అంజన టౌన్షిప్ పై ఎంతోమంది ఫిర్యాదులు చేశారని ప్రభుత్వాధికారులు వచ్చి ఎలాంటి ప్రభుత్వ భూమి అంజన్న టౌన్ షిప్ లో లేదని నిర్ధారించిన కానీ కొంతమంది అందులో ఇల్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజలను నన్ను రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం అంజన టౌన్ షిప్ లేఔట్ ప్రారంభించినప్పుడు అన్ని రకాలుగా ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్న తర్వాతనే అందులో క్రయవిక్రయాలను ప్రారంభించామని అప్పటినుండి ప్రభుత్వం ఏ విధంగా అయితే లేఅవుట్ పర్మిషన్ ఇవ్వడానికి ఎలాంటి అర్హతలు ఉండాలో అన్ని పత్రాలు సంబంధిత అధికారులకు సమర్పించిన తర్వాతనే ప్రారంభించామని రాజేశ్వర్ రావు తెలిపారు. ఒక మీడియా ఛానల్ ఒక పత్రిక రిపోర్టర్ ను అడ్డుపెట్టుకొని నా పైన తప్పుడు రాతలు రాస్తే సహించేది లేదని రాజేశ్వరరావు హెచ్చరించారు.

## బాధిత కుటుంబాలకు 'కుటుంబ భరోసా'

# ఆర్థిక చేయూత



కామారెడ్డి టౌన్, డిసెంబర్ 25 ( తెలంగాణ పత్రిక )

అనారోగ్యం ప్రమాదాల బారిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా 'కుటుంబ భరోసా' సంస్థ తన వంతు సాయం అందిస్తోంది. కామారెడ్డి పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు గురువారం రాష్ట్ర యూనియన్ సహకారంతో జిల్లా ,మండల కమిటీల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి టౌన్‌కు చెందిన దీకొండ వెంకటేశం గత కొన్ని నెలల క్రితం పక్షవాతానికి గురై, ప్రస్తుతం ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నారు. అలాగే, వేముల రవికుమార్ అనే వ్యక్తికి కాలు విరగడంతో గత రెండు నెలలుగా పనులకు వెళ్లలేని స్థితిలో పరిమితమయ్యారు. వీరిద్దరి దయనీయ స్థితిని గమనించిన కుటుంబ భరోసా సభ్యులు, ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేశారు. రాష్ట్రవ్యాప్త సేవలలో భాగంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కుటుంబ భరోసా పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు వందలాది మంది బాధితులకు చేయూతనిచ్చామని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, క్యాషియర్ భూపాల్, పట్టణ అధ్యక్షులు బాలరాజ్, కార్యదర్శి గోపి, క్యాషియర్ ప్రసాద్‌తో పాటు సభ్యులు శ్రావణ్, శమీర్, శ్రీనివాస్, శీను, సంతోష, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీలో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయ్ జయంతి వేడుకలు



కూకట్‌పల్లి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయ్ శత జయంతి వేడుకలను కేపీహెచ్‌బీ కాలనీలోని ఫోరమ్ మాల్ సర్కిల్ వద్ద బీజేపీ నాయకులు గురువారం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నాయకులు శివరాత్రి దామోదర్, కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎస్.ప్రీతంరెడ్డి పాల్గొని వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి వాజ్పేయి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో పార్టీ శ్రేణులందరూ కలిసికట్టుగా పని చేసి బీజేపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 114 డివిజన్ కన్వీనర్ గురుప్రసాద్, స్టేట్ ఓబిసి మోర్చ సెక్రెటరీ సుధ, రవి, కోటేశ్వరరావు, గాంధీ, రాజు, వరలక్ష్మి, చిన్న నర్సింహులు, రవి, మహేందర్, సులోచన, హుస్సేన్, భాగ్యలక్ష్మి, నాగలక్ష్మి, రేణుక, దుర్గ శాంతి, శివలీల, ప్రశాంత్, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుల్కల్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆరుగురు ఎంపిక

సంగారెడ్డి డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం విద్యార్థులు కరీంనగర్ పట్టణంలో ఈ నెల 26 ,27 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పుల్కల్ కేజీబీవీపీ కి చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పీడీ శోభ తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు తరలి వెళ్లారు. వారికి సపోర్ట్ గా గ్రామ ప్రజలు కూడా అందరూ ప్రతికు చాటుకుని విద్యార్థులకు మేము ధైర్యంగా ఉంటామని వారు కూడా గ్రామ పెద్దలతో సహా తెలపడంతో పిడి శోభ విద్యార్థులను పోటీల్లో పాల్గొనేందుకు తరలించారు. ఏది ఏమైనా ధైర్యం చెప్పే గుణం ఉండాలి ఆటలు ఆడేవారికి ధైర్యం వస్తుంది ఆటలు మంచిగా ఆడతారు ధైర్యం లేనివారు ఆటల్లో ఓడిపోతారు అందుకే ముందడుగు వేయాలి గాని వెనకడుగు వేయరాదని పిడి గారు తెలిపారు.

## భారతి నగర్ డివిజన్ ఎల్ఐజి చర్చిలో అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు

-ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి లో ఉన్న ఎల్ఐసి చర్చిలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లుగా ప్రతి సంవత్సరం ఈ చర్చిలో ప్రార్థనలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని వారు పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, సోదరభావానికి ప్రతీక అని వారు పేర్కొంటూ, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో మెలగాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు, భగవంతుని కృపతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రజల సహకారం, ఆశీస్సులతో ప్రజాసేవకు అవకాశం కల్పించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. అనంతరం పాస్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్ఐజి చర్చిలో క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు




పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం ఆనందకరమని అన్నారు. కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డికి యేసు ప్రభు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, క్రైస్తవ సోదరులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రెబ్బనపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన కొక్కిరాల సురేఖ



తెలంగాణ పత్రిక డిసెంబర్ 25 దండేపల్లి

దండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొప్పాడి మురళి ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం వారి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఇదే గ్రామానికి చెందిన కోదురుపాక సత్తయ్ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబాన్ని మరియు నర్సాపూర్ గ్రామానికి చెందిన తోట్ల కొమురయ్య అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు వారితో పాటు ఆర్. జి. పి .ఆర్. ఎస్. జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి పార్టీ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు మాజీ జెడ్పిటిసి గడ్డం నాగరాణి, రెబ్బెనపల్లి గ్రామ సర్పంచ్ కందుల కల్యాణి అశోక్ , మండల నాయకులు ముత్యాల శ్రీనివాస్ ,కంది సతీష్ , బోయిడి వెంగల్ రావు యూత్ అధ్యక్షులు నవీన్ ఆకుల దుర్గాప్రసాద్ ,గాండ్ల సత్యనారాయణ ,గాజుల లక్ష్మి నారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ రాకేష్ మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గురువారం రోజున అటల్ బీహారీ వాజ్ పేయి 101 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ" చీకటి విడిపోయింది కమలం వికసిస్తుంది" అంటూ నాడు చాటి చెప్పి బిజెపిని విజయతీరాలకు చేర్చిన మార్గదర్శకులు మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి అని గుర్తు చేశారు ఆర్థిక సంస్కరణలు, దౌత్య సంబంధాలను మెరుగుపరిచినందుకు గాను మాజీ ప్రధాని అటల్ బిహారి వాచ్ పేయి కీ భారతరత్న అవార్డు అందుకున్నారు నేడు వారి జయంతి సందర్భంగా మండల ప్రజలందరికీ సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వార్డు సభ్యులు దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు సర్వోత్తమ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ రవీందర్ ఎల్లం రమేష్ దేవరాజు అనిల్ దేవేందర్ యాదవ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రేమ, కరుణే క్రీస్తు సందేశం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ : సెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

లోక రక్షకుడు యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యా నిలయంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గాలు విశ్వవ్యాప్తమని, మానవాళి ఐక్యతకు అవే దిక్సూచి అని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే సేవా దృక్పథాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. క్రైస్తవ విద్యా సంస్థలు సమాజానికి అందిస్తున్న విద్యా సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు, సుపీరియర్



సిస్టర్ నక్షత్రం, హెడ్మాస్టర్ ఆన్ జ్యోతి,రోస్ మేరీ, స్టెల్లా శౌరీలు, విజయ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అటల్ బిహారీ వాజపేయి శివరాజయ్య: చింతకింది గోవర్ధన్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 25,(తెలంగాణ పత్రిక)

ఆటల్ బిహారీ అటల్ బిహారీ వాజపేయి గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా శేరిలింగంపల్లి బీజేపీ సీనియర్ నాయకులు పెద్దలు, పూజ్యులు శివరాజయ్య గారిని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చింతకింది గోవర్ధన్ గౌడ్ చందనగర్ లోని వారి నివాసానికి వెళ్ళి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా శేరిలింగంపల్లి అటల్ బిహారీ వాజపేయి గా పిలుచుకునే శివరాజయ్య గారిని సత్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శివరాజయ్య గారితో 1999 లో నేను శేరిలింగంపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా వున్నప్పటినుండి వారితో అనుబంధం ఉన్నదని అన్నారు . ఆయన ఉపన్యాసాల ద్వార, పార్టి కిసంబంధించిన దేశ భక్తి పాటల ద్వార కార్యకర్తల్లో ఉత్సాహాన్నింపేవారని అన్నారు. జనసంఘ్ నుండి పార్టీ పనిచేసిన శివరాజయ్య గారిని సత్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు..



# కాలనీల సమస్యల పరిష్కారమే లక్ష్యం కిషోర్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ గండి మైసమ్మ 294 సర్కిల్ సాయి పూజ కాలనీలో బి.కే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే కాకుండా బస్తీలలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్వరలో "బస్తీ బాట" కార్యక్రమం ద్వారా నేరుగా బస్తీలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఆరోగ్యంతో పాటు అభివృద్ధి కూడా ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. వైద్య శిబిరానికి సహకరించిన హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ కావలి గణేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఫాతిమా, భాస్కర్, కాసిం భాయ్, మూసిం భాయ్, గజేంద్రతో పాటు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన 2026 సంవత్సరానికి సంబంధించిన మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో మున్నూరు కాపు సంఘం తనకు అండగా నిలిచిందని, మూడు సార్లు విజయం సాధించడంలో, అలాగే 2023 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందడంలో సంఘం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. మున్నూరు కాపు సంఘం అభివృద్ధి, అభ్యున్నతికి తాను సంపూర్ణంగా కట్టుబడి ఉన్నానని, రానున్న రోజుల్లో సంఘం భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు డా. కొండా దేవయ్య పటేల్, కాచిగూడ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బూరుగుబావి హనుమంతరావు, జిల్లా యువత అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు బూరుగు లక్ష్మీనారాయణ, సలహాదారులు సగ్గిడి కృష్ణ, షామీర్పేట్ నర్సింగరావు, లింగమూర్తి, ఉపాధ్యక్షులు సాయిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, కోశాధికారి జంగిటి రవి, మున్నూరు కాపు సంఘం సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో ఘనంగా జాతీయ సుపరిపాలన దినోత్సవం వేడుకలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25:

భారతీయ జనతా పార్టీ సహ వ్యవస్థాపకులు, భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి సందర్భంగా నిజాంపేట హనుమాన్ టెంపుల్ వద్ద నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ సుపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, 1924 డిసెంబర్ 25న మధ్యప్రదేశ్‌లోని ఒక సాధారణ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన అటల్ బిహారీ వాజపేయి విద్యార్థి దశలోనే ఆర్ఎస్ఎస్‌లో చేరి, అక్కడ నేర్చుకున్న క్రమశిక్షణ, సనాతన ధర్మ విలువలతో దేశ సేవకు అంకితమయ్యారని పేర్కొన్నారు. మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన మొదటిసారి 13 రోజులు, రెండోసారి 13 నెలలు, మూడోసారి పూర్తి కాలం పదవీకాలం పూర్తి చేసిన తొలి కాంగ్రెస్‌తర ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచారని అన్నారు. అయన ప్రధానమంత్రి పదవీకాలంలో రాజస్థాన్ ఫోక్రాన్‌లో అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచానికి భారత్ శక్తిని చాటారని, కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పారని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మించి ప్రజా సంక్షేమానికి బలమైన పునాదులు వేశారని అన్నారు. ప్రతిపక్ష నేతల నుంచికూడా ప్రశంసలు అందుకున్న గొప్ప రాజనీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజపేయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ప్రధాన కార్యదర్శి సచిన్, శ్రీనివాస్ గుప్తా, ఎస్సీ అధికార ప్రతినిధి దాసి నాగరాజు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, సుబ్బారావు, ఓబీసీ సెక్రటరీ రవి యాదవ్, బిల్డర్ సెల్ అధ్యక్షులు



పద్మ ప్రసాద్, ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి, కార్యదర్శి సతీష్ కృష్ణ, కౌశిక్ నాయుడు, పాండు, ఓబీసీ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మల్లేష్, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, ఎక్స్ సర్వీస్ సెల్ ఈశ్వర్ రావు, విష్ణు, బీజేవైఎం నాయకులు నరసింహారెడ్డి తదితర నాయకులతో పాటు అటల్ బిహారీ వాజపేయి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

-ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం నాగిళ్ళ గ్రామానికి చెందిన చాట్ల మల్లమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మరియు నాగిల్ల గ్రామ సర్పంచ్ పాలకూర్ల సంతోష రాజు గౌడ్ మూడు వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కంచనపల్లి సత్తయ్య, వార్డు సభ్యులు వడ్డమోని శేఖర్, చాట్ల లక్ష్మి శ్రీశైలం, పెరుమల్ల మహేంద్ర లింగం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సూరమళ్ళ చెన్నయ్య, చాట్ల యాదయ్య, పులి కంటి మహేష్, చాట్ల జంగయ్య, గ్రామస్తులు ఉన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్ పేయ్ జయంతి వేడుకలు



కూకట్‌పల్లి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయ్ శత జయంతి ఉత్సవాలు ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలో గురువారం ఘనంగా జరిగాయి. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్, ఎస్.రవీందర్ రావు, వి.కేశవరావు ప్రభృతులతో కలిసి భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు వాజ్ పేయ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడటంతోపాటు ప్రధానమంత్రిగా వాజ్ పేయ్ దేశాన్ని అన్నిరంగాల్లో గణనీయంగా అభివృద్ధి చేశారని కితాబిచ్చారు. పేద ప్రజలకు వాజ్ పేయ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ ప్రతిఒక్కరు ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని అల్లూరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమోర్ వెంకటస్వామిరెడ్డి, డి.నర్సింగ్ యాదవ్, విజిత్ వర్మ, నర్సింగ్ రావు, చారి, రాంరెడ్డి, మహిళా మోర్చా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను ప్రజలు నమ్మవద్దు





-డి ఎస్ పి నాగేంద్ర చారి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని హీరాల తండాలో గత నాలుగు రోజుల క్రితం గుగులోతు రాజేష్ (35) అని అతను ఆదివారం శు క్రవారం రోజున అమాయక ప్రజలను నమ్మిస్తూ ప్రజలకు తాగితులు నిమ్మకాయలు, కడుతున్నారని ఇతర ప్రదేశాల నుంచి చాలామంది అతని దగ్గరికి వచ్చి, తాగితులు కట్టిపించుకుంటున్నారని, విషయం తెలుసుకున్న డి ఎస్ పి నాగేంద్ర చారి గురువారం రోజున హిరాలాల్ తండకు చేరుకొని అక్కడి తండావాసులను కలిసి మాయమాటలు చెబుతున్నా రాజేష్ ని కలిసి ఇటువంటివి ఇంకోసారి జరుగుతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎక్కడ తండావాసులకు ఇటువంటివి చేస్తే మీ ప్రాంతానికే చెడు పేరు వస్తుందని ఇలాంటివి మళ్లీ జరగకుండా చూసుకోవాలని సర్పంచ్ కి సూచించారు అనంతరం. ఈ సందర్భంగా డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ.. మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని, మూఢ నమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని సూచించారు.మూఢనమ్మకాలతో ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకోవద్దనీ ఏదైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలని, ఈ రోజుల్లో ఆసుపత్రులలో ఆధునిక వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. లేనిపోని మూఢనమ్మకాలతో ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని తెలిపారు గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు. ఆశ, భయం, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి.. బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు. ఖాతా వివరాలు, వ్యక్తిగత వివరాలను గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలి..
ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలన్నారు. మూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిరిసిల్ల పోలీస్ కళాబృందం సభ్యులు , తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి వేడుకలు



భిక్కనూరు,డిసెంబర్ 25 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతి సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూలదండ వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ క్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఫోక్రాన్ అను పరీక్షతో భారతదేశ శక్తి సమర్థ్యాలను తెలియజేశారు, అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు, మన దేశ పౌరుషాన్ని పరాక్రమాన్ని పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన దీరోదాత్తుడు, సుపరిపాలనకు నిలువెత్తు రూపం అని కొనియాడారు,ఈసందర్భంగా మండల ఉపాధ్యక్షులు అరిగే నర్సింలు, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్, జిల్లా కోశాధికారి రమేష్ రెడ్డి, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగభూషణం,పవన్, రామచంద్రం, మహేందర్ రెడ్డి, సుజిత్ సాయి రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## “ఎక్స్ప్రెస్ కార్ కేర్” సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25:

గాజుల రామారం డివిజన్ మహదేవపురంలోని భారత్ పెట్రోల్ పంపు సమీపంలో నిర్వాహకులు మున్నా సింగ్, అజయ్ సింగ్, రంజిత్ సింగ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన “ఎక్స్ప్రెస్ కార్ కేర్” సర్వీస్ సెంటర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన వ్యాపారాలు యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. నాణ్యమైన సేవలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ మాజీ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, బోయిని మహేష్, అఖిల్, ప్రసాద్, శివ నాయక్, మోసిన్, జునైద్, వాహీద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే



నర్సంపేట డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

క్రిస్మస్ పండుగ సందర్భంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్ ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తంకుమార్ తల్లిదండ్రులతో పాటు వారి కుటుంబ సభ్యులంతా శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ ,నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, వాణిజ సెల్ అధ్యక్షులు గంధం నరేందర్ గుప్తా, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండం రతన్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి పట్టణ కార్యదర్శి గిరిగాండ్ రమేష్ గౌడ్ పట్టణ కమిటీ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,

## రోడ్డుకు ఇరువైపుల ముళ్ళ చెట్లను తొలగించిన బ్రాహ్మణపల్లి సర్పంచ్ మండల కుమారస్వామి



వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 25 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మండల కుమారస్వామి గురువారం గ్రామంలో రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లు,తుమ్మ చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారస్వామి మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా గ్రామంలో అభివృద్ధి నోచుకోలేదని, మొదట పిచ్చి చెట్లను తొలగించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపున చెట్లు ఉండడం ద్వారా రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ముళ్ళచెట్ల తొలగింపు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని పారిశుద్ధ్యం, తదితర చేయాల్సిన పనులు తొందరలోనే చేపడతామని తెలిపారు. రోడ్డుకి ఇరువైపుల ముళ్ళ చెట్ల తొలగింపు పై గ్రామ ప్రజలు నూతన సర్పంచ్ మండల కుమారస్వామిని ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులంతా సంఘటితం కావాలి

-చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్

చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 25

చేనేత సమస్యలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పర్యటన చేపట్టిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుల రాపోలువీరమోహన్, గురువారం నాడు చండూరు మున్సిపాలిటీలో పర్యటించి, చేనేత కార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా ఆయన చేనేత కార్మికుల సమస్యలపై తమ గళాన్ని వినిపిస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, చేనేత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారు. వారు చండూరుకు విచ్చేసిన సందర్భంగా.. చండూరు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరుగినది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఆ దిశగా స్థానిక ఎమ్మెల్యేలు 29 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించు కోవడానికి చేనేత కార్మికు లందరూ సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం, ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి సమావేశంలో చెరుకు మల్లయ్య , చెరుకు విజయ్ , జెల్ల రఘు , చండూరు పట్టణ పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు పులిపాటి ప్రసన్న , ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం,ఏలె మహేష్,జూలూరు వెంకటేశం,బొల్ల జనార్ధన్, వర్కాల విజయ్, కర్నాటి శ్రీను,గుర్రం రాము,రుద్ర శేఖర్, పద్మ పవన్, చేనేత కార్మికులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.




# ఇరుకుల్ల వారి దివ్య పడిపూజ మహోత్సవం

-42వ రోజు మహా అన్న ప్రసాద వితరణ

నర్సంపేట డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణము యందు ఈరోజు 25 డిసెంబర్ 2025 శుక్ర స్థానిక నర్సంపేట పట్టణము యందు గురువారం రోజు 25 డిసెంబర్ 2025 వారం గురువారం రోజున శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో ఇరుకుల్ల మహాలక్ష్మి శంకరయ్య దంపతుల కుమారుడు శ్రీనివాస్ రజిత దంపతుల కుమారుడు దయాకర్ జన్మదిన సాయి తేజ స్వాతి లు నూతన వస్త్రాలతో పడిపూజ బాధ్యులుగా పాల్గొనగా ప్రధాన అర్చకులు దేవిశ్మిశ్రా బృందం చే తాంత్రిక పూజ విధానంలో పదునెట్టాంబడి పై జ్యోతులు వెలిగిస్తూ స్వామివారి పంచలోహ విగ్రహానికి అభిషేకాలు పల్లకి సేవలు చేయగా శిరస్సుపై నైవేద్యం స్వీకరించి స్వామివారికి సమర్పించగా భక్తులు మాలధర స్వాములు మహా అన్న ప్రసాద విత్తరణలో పాల్గొన్నారు ఈరోజు మహా అన్నప్రసాద వితరణ బాధ్యులుగా అచల్ దేవిష్ మిశ్రా దేవాలయ ప్రధాన అర్చకులు కేతుడి భవాని అశోక్ రెడ్డి ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఊర్మిళ ఓం సాయి రియల్ ఎస్టేట్ బృందం నర్సంపేట లింగాల అమృత వంశీధర్ రెడ్డి పబ్బ దీప్తి సదాశివుడు తమన్నా ఎంటర్ప్రైజెస్ వరంగల్ గుట్టం వినిత్ తల్లి నాగమణి కీర్తిశేషులు పటూరి సోమయ్య సరోజన జ్ఞాపకార్థం వంశీకృష్ణ అశోక్ అరుంధతి రావుల శ్రీలత లక్ష్మీనారాయణ నార్ల సరస్వతి లు పాల్గొనగా ఆలయ చైర్మన్ పడిపూజ అన్నదాన బాధ్యులకు ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ మాదారపు చంద్రశేఖరం దుబ్బా రమేష్ బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ భూపతి ఇరుకుల్లా వీర లింగం శ్రీరాం ఈశ్వరయ్య శ్రీరాం కిరణ్, శ్రీరాముల కార్తీక్ దొడ్డ వేణు మల్యాల రాజు ఆకుల ప్రభాకర్ దేవాలయ కమిటీ మరియు అర్చకులు గురుస్వాములు మాలధార స్వాములు పలు గ్రామాల మహిళలు భక్తులు పాల్గొన్నారు



# బాల యేసు పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





-ముఖ్య అతిథులుగా హాజరైన ఫాదర్ దిలీప్ కుమార్
-దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి
-ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు

దేవరుప్పుల, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన దేవ రుప్పుల బాల యేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం అర్ధరాత్రి ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల భవనంతో పాటు, పాఠశాలలోని ఆలయాన్ని, ప్రాంగణాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. తాత్కాలిక ప్రత్యేక పశు వుల పాకను నిర్మించి అందులో యేసు జననం యొక్క ప్రతిమలను ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేర్యాల ఫాదర్ దిలీప్ కుమార్, దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాదర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ యేసు ప్రభువు పశు వుల పాకలో జన్మించిన జన్మ వృత్తాంతం గురించి వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత సర్పంచ్ కృష్ణమూర్తి తో కలిసి ఫాదర్ దిలీప్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు కేకు కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఎల్లవేళలా ఆనందంగా ఉండాలని కోరారు. పేద క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని బాల యేసు పాఠశాలలో జరిగిన విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మదన్ మోహన్, మహేష్, అనిత, మాధవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

జిహెచ్ఎంసి అమీన్పూర్ పరిధిలోని పలు కాలనీల్లో క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. జవహర్ నగర్ కాలనీలో డేవిడ్ పాస్టర్, శ్రీరామ్ నగర్ కాలనీలో జై కుమార్ పాస్టర్, ఎన్టీఆర్ కాలనీలో జేమ్స్ పాస్టర్, బీరంగుడలో జగన్ పాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాల సమైక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అనంతరం పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు, యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# జమ్మికుంటలో వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు శోభాయాత్ర !





-జమ్మికుంటలో కన్నులపండువగా అయ్యప్ప ఆరట్టు మహోత్సవం!
-ఆధ్యాత్మిక శోభతో పులకించిన జమ్మికుంట పురవీధులు.
-మణికంఠుని నామస్మరణతో మారుమోగుతున్న పట్టణం.
-మనోహరంగా స్వామివారి అలంకరణలు వేషధారణలు.

హుజురాబాద్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. మణికంఠుని నామస్మరణతో పురవీధులు మారుమోగుతున్నాయి. నేడు అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.కేరళ చెండ మేళం భక్తుల కోలాహలం తో నిండిపోయింది.ఈ శోభాయాత్రలో స్వామివారి ప్రతిరూపాలైన అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేరళ సాంప్రదాయాన్ని తలపించేలా కళాకారులు వాయిస్తున్న చెండ మేళం వాయిద్యాలు యాత్రకు ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను చేకూర్చాయి. వాయిద్యాల దరువుకు అనుగుణంగా భక్తులు అడుగులు వేస్తూ డాన్సులు భజనలు చేస్తూ ముందుకు సాగడం జరిగింది. పట్టణంలోని ఫ్లైఓవర్ సమీపంలో వందలాది మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు.అయ్యప్ప స్వామి పల్లకిని దర్శించుకునేందుకు మహిళలు, పిల్లలు, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# దోమకొండను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

-నూతన సర్పంచ్ ఐరేని నరసయ్య

కామారెడ్డి, డిసెంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రాన్ని ఆదర్శ గ్రామంగా గుర్తింపు తెచ్చే విధంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఐరన్ నరసయ్య అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి సంఘం వారు నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సర్పంచ్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పాత తాలూకా కేంద్రమైన దోమకొండకు ఒక ప్రత్యేకత ఉందని దోమకొండ గడికోట కు వినేసుకో గుర్తింపు వచ్చిందని అదే కోవలో దోమకొండ కుడిచెరువు మినీ ట్యాంక్ బండ్ల అభివృద్ధి చేస్తామని గ్రామ పరిసరాలలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఇక్కడి నుండి తరలి వెళ్లిన ఎస్ టి ఓ కార్యాలయం తెప్పించుటకు తన వంతు కృషి చేస్తామన్నారు. డిగ్రీ కాలేజ్ ఏర్పాటు కోసం పోరాడుతామన్నారు గ్రామం పెద్దదైనందున సామాజిక పెన్షన్ల పంపిణీ లో పెన్షన్ దారులకు ఇబ్బందులు కలియకుండా పలుగడ్డ ప్రాంతంలో ఒక కౌంటర్ ఏర్పాటుకు అధికారులతో మాట్లాడతామన్నారు గ్రామంలో పరిశుభ్రత నీటి సరఫరా సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు గ్రామంలో నిరుపేదలైన వారికి ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలు నిర్మించుకొనుటకు అదనంగా గృహాలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ద్వారా మంజూరు చేయిస్తామని అన్నారు. దోమకొండలో చేనేత రంగాన్ని పునరుద్ధరించుటకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు తెలంగాణ సమ్మిట్ లో ఇక్కడికి ఒక పెద్ద ఫ్యాక్టరీ రాబోతుందని ఆయన అన్నారు. తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన సూచించారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించుటలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కలుపుకొని సమిష్టిగా కృషిచేసి దోమకొండకు మంచి పేరు తేవాలని సదుద్దేశంతో తమందరం ఉన్నామని ఎందుకు



గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్ లు అర్హులందరికీ ఇప్పించడానికి తనవంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఈ సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేక నాగరాజ్ కార్యదర్శి బొమ్మల గంగాధర్ కార్యవర్గ సభ్యులు ఉప సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ బెజవాడ శ్రీకాంత్ వార్డు సభ్యులు శేఖర్ లతా రాజేందర్ బత్తిని సిద్ధ రాములు లతోపాటు సంగమేశ్వర ముత్యంపేట గ్రామాలకు చెందిన పద్మశాలి సంఘం ప్రతినిధులు పాండిదారులు పెద్దమనుషులు యువజన పద్మశాలి సంగం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సేవా భావంతో రాజకీయ ప్రస్థానం

-తిరుమలకుంట గ్రామపంచాయతని ముందుకు తీసుకెళ్లడానికి కార్యచరణశీ రూపొందించిన నూతన సర్పంచ్ రాజేష్

అశ్వరావుపేట ఆర్ సి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 25.

అశ్వరావుపేట నియోజకవర్గ లో తిరుమలకుంట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన రాజేష్ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్నారు. కష్టపడే కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన రాజేష్, తన తాత గ్రామ ప్రెసిడెంట్‌గా ఉన్న కాలం నుంచే రాజకీయాలపై ఆసక్తి పెంచుకొని, సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ప్రజాజీవితంలో అడుగుపెట్టారు. విద్యను ఆయుధంగా చేసుకొని గ్రామ సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుంటూ, గ్రామపంచాయతీ పరిధిలోని మౌలిక సదుపాయాలు, ప్రజల అవసరాలు, రోజువారి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు చేరువయ్యారు. ఎవరికైనా కష్టం వస్తే ముందుగా స్పందించే వ్యక్తిగా గ్రామంలో మంచి పేరు సంపాదించారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా రాజకీయాన్ని ఒడిసి పట్టుకున్న రాజేష్, నిరంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ఆ విశ్వాసమే నేడు ఆయనను సర్పంచ్ పీఠంపై కూర్చోబెట్టింది. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే, ఇంకా గ్రామపంచాయతీ కార్యాలయంలో పూర్తిస్థాయి వసతులు లేకపోయినా, తనకు నచ్చిన సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. శుభ్రత కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్షంగా స్పందించడం, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు ముందుకు తీసుకెళ్లడం వంటి చర్యలతో తన పాలనకు ఆరంభంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. “పదవి కోసం కాదుడ సేవ కోసమే రాజకీయంలోకి వచ్చాను. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా లక్ష్యం” అని రాజేష్ పేర్కొన్నారు. సేవా భావం,



వినయశీలత, కష్టపడే స్వభావం కలిగిన నాయకుడిగా రాజేష్ తిరుమలకుంట గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# క్రీస్తు బోధనలు ముందుకు తీసుకెళ్లాలి టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి

సంగారెడ్డి డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డిలో గురువారం జరిగిన క్రిస్టమస్ కార్యక్రమంలో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ, ఏసుక్రీస్తు స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభంజని ఏసుక్రీస్తు బోధించారని, ప్రతి సంవత్సరం క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలని అవి ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన విలువలను బోధిస్తాయని ఆమె తెలిపారు. ఇలాంటి అప్పుడు యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతి, ఐక్యత న్యూ పెంపొందిస్తాయని పేర్కొన్నారు, కుల, మత వర్గ బేధాలు లేకుండా అందరూ మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ పండగ మానవాళికి ఆశ, ఆనందం పరస్పర గౌరవం అనే సందేశాన్ని అందిస్తుందని అన్నారు. అంతకుముందు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని ప్రజల సుఖసంతోషాలు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థన చేశారు అనంతరం క్రైస్తవ మత సోదరుల సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు ఏసుక్రీస్తు అడుగుజాడల్లో నడిచే వారికి ఆశీర్వాదం ఎప్పుడూ వారిది ఉంటుందని ఆమె తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో తుపాకి అనంత కిషన్, సంతోష్ కుమార్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కియాఫుర్ పర్వతాధిరోహణ కి బానోత్ వెన్నెలకు 5 లక్షల 50 వేల రూపాయల సహాయం అందించిన కామారెడ్డి ఎమ్మెల్యే



కామారెడ్డి ,డిసెంబర్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లామాచారెడ్డి మండలం సోమారిపేట గ్రామానికి చెందిన బానోత్ వెన్నెల కియాఘర్ పర్వతాన్ని ఆదిరోహించడానికి వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానం చేసి వీడ్కోలు పలికిన బిజెపినాయకులు. ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ మొదట తాను ఈ రంగంలో అడిగినప్పుడు గతంలో ఎమ్మెల్యేగా గెలవక ముందు 25 రూపాయల ఆర్థిక సహాయం చేశారని, తర్వాత దక్షణ ఆఫ్రికా దేశంలోని టాంజానియా లోని 5847 మీటర్ల ఎత్తు గల కిలిమంజారో నీ అధిరోహించడం జరిగిందనీ, ప్రస్తుతం హిమాలయాలను అధిరోహించే క్రమంలో శిక్షణలో భాగంగా ప్రస్తుతం లే లగ్ధాక్ లో ఉన్న 6100 మీటర్ల ఎత్తైన కియాఘర్ పర్వతాన్ని అధిరోహించేందుకు ఈ నెల 28 న లే లడ్డక్ నుండి ప్రారంభించనున్న సందర్భంగా కామారెడ్డి నుండి ప్రారంభం అయి కామారెడ్డి కి చేరుకునే వరకు అయ్యే ఖర్చు సుమారు 5 లక్షల 50 రూపాయలు తన చిన్ననాటి మిత్రులు అయినటువంటి విజయ్, ఆనంద్, దినేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వ్యాపారవేత్త గబ్బుల శేఖర్ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అందరూ కలిసి ఇవ్వడం జరిగిందనీ వారికి కృతజ్ఞతలు తెలిపింది. బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విపుల్ జైన్ మాట్లాడుతూ పర్వతాధిరోహణ కు బానోత్ వెన్నెల అడిగిన వెంటనే తనఅ సొంత డబ్బులు 5 లక్షల 50 వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా అన్ని రకాల సౌకర్యాల కల్పనలు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కృషి చేశారని, ఈ రకంగా కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన యువత క్రీడలు, చదువులు, ఇతర రంగాల్లో నైపుణ్యం ప్రదర్శించిన వారికి తన వంతుగా సహాయ సహకారాలు అందించడంలో కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎ ముందుంటారని అన్నారు. ప్రతి ఒక్కరు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ కామారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాల్లో ముధంజలో ఉండాలన్నదే వెంకటరమణారెడ్డికళ అని అన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీవాజ్ పేయి జయంతి వేడుకలు

-దేశం కోసం అహర్నిశలు శ్రమించి దేశం కోసం సేవ చేసిన మహనీయుడు.
-బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు.



హుజురాబాద్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్పేయి జయంతి వేడుకలు గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించి, వాజపేయి చిత్రపటానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు, కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ వాజపేయి గొప్ప కవిగా, దేశభక్తుడిగా, దేశం కోసం అహర్నిశలు శ్రమించి దేశం కోసం సేవ చేసిన మహనీయులు, రాజకీయ నాయకులలో అజాత శత్రువు గా పేరుగాంచిన అటల్ జీ అని కొనియాడారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయని, పార్టీలు ఏర్పడతాయి, కనుమరుగవుతాయి కానీ దేశం మాత్రం శాశ్వతంగా ఉంటుందని అటల్ జీ అన్నారని గుర్తు చేశారు. అణు పరీక్షలు చేయొద్దని అమెరికా లాంటి దేశాలు హెచ్చరించిన అణు పరీక్షలు చేసి దేశ సత్తాని ప్రపంచ దేశాలకు చూపించారని, పాకిస్థాన్ పై 1999లో కార్గిల్ యుద్ధంలో వాజపేయి హయాంలో గెలిచామని, భావితరాలకు అటల్ జీ జీవితం స్ఫూర్తి అని కొనియాడారు, భారతరత్న అటల్ బీహారి వాజ్పేయి జయంతి రోజున సుపరిపాలన దినోత్సవం కేంద్రప్రభుత్వం ప్రకటించిందన్నారు.అటల్ బీహార్ వాజ్పేయి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకుర్, మాచనపల్లి ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప, గంగాభవాని, బూరుగుపల్లి రాము, తూడి రవిచందర్, వేముల జగన్, ఉడుగుల మహెందర్, కురిమిళ్ళ అశోక్, రామస్వామి, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, బొజ్జ శరత్, నాగపూరి విజయ్, దొడ్డే వేణు, ముదాం సురేష్, సిరియాల విజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి

### జన్నారంలో ఘనంగా సేవా కార్యక్రమాలు



**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 25 :**

జన్నారం మండలంలోనిదభారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ యవనికపై రెపరెపలాడించిన మహోన్నత నాయకుడు, భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకలను జన్నారం మండల భారతీయ జనతా పార్టీ శాఖ అత్యంత వైభవంగా నిర్వహించింది. మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు సారథ్యంలో జరిగిన ఈ వేడుకలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, సేవా దృక్పథంతో కొనసాగాయి. ఆసుపత్రిలో పండ్ల పంపిణీ రోగుల పరామర్శ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. దేశ ప్రగతికి బాటలు వేసిన వాజ్పేయి అడుగుజాడల్లో నడుస్తూ, సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు పేర్కొన్నారు.

**మహనీయుని సేవలు అజరామరం**

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య మరియు ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అజ్మీరా బద్రి నాయక్ ప్రసంగిస్తూ.. వాజ్పేయి దేశానికి అందించిన సేవలను కొనియాడారు. పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా భారత శక్తిని ప్రపంచానికి చాటిన ధీశాలి ఆయనని, అంత్యోదయ మార్గంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని స్మరించుకున్నారు. గ్రామగ్రామానికి రహదారులను అనుసంధానించిన ఘనత ఆయనకే దక్కుతుందని వారు ఉద్ఘాటించారు. పాల్గొన్న ప్రతినిధులు ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పవన్, పొనకల్ ఉప సర్పంచ్ అప్పల జలపాతి, పార్టీ ప్రధాన కార్యదర్శి బూరగడ్డ జగన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బెడద గోపాల్ పాల్గొన్నారు. అలాగే బూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, పూర్ణచారి, దిలీప్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వాజ్పేయి చిత్రపటానికి నివాళు లర్పించారు.

## విజ్ఞాన కేంద్రంలో

### ఆవుల బాలానందం జయంతి వేడుకలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 25**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలశీ పంచశీల విజ్ఞాన కేంద్రం లో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ముఖ్యఅతిథిగా హాజరవ్వగా మండల అధ్యక్షులు లక్కం బాబు ఆధ్వర్యంలో జాతీయ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆవుల బాలనాదం గారి 80 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ బాలనాదం గారు ఉద్యోగాన్ని వదిలిపెట్టి మాలల అభ్యున్నతి కోసం కృషి చేశారు హైదరాబాదులోని కోటిలో ఉన్న ఇల్లు అమ్మి మాలల ఐక్యవేదిక ఏర్పాటు కోసం కృషి చేశారు జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాలలోని మా మాలలను ఏకతాటి పైకి తెచ్చి మన హక్కుల కోసం పోరాడాలని తెలియజేశారు మన రాష్ట్రమంతటా తిరిగి అన్ని జిల్లాలలో కార్యవర్గ సభ్యులందరికీ కలిసి మనమందరం ఐక్యంగా ముందుకు సాగాలని తెలియజేశారు ఆవుల బాలనాథం ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి వార్డు మెంబర్ రెడ్డి మల్ల రాజనర్సు బరిగెల అభిలాష్ లక్కం నాంపల్లి బరిగెల సురేష్ దోసల రామచంద్రం కడారి బాబు మద్దెల బాలరాజు కడారి రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా నారాయణ సింగ్



**ముధోల్:25డిసెంబర్(తెలంగాణ పత్రిక)**

ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సంస్థలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా నారాయణ సింగ్ ను నియమిస్తున్నట్లు విద్యుత్ శాఖా అధికారులు గురువారం తెలిపారు. లక్ష్మణ చందాలో ఇ నారాయణ సింగ్ లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది, బదిలీపై ముధోల్ కు వచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం (1104) జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. లైన్ ఇన్స్పెక్టర్ నుండి సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన తమ సహోద్యోగి నారాయణ సింగ్ చిన్న నాటి నుండి కష్టపడే వ్యక్తిత్వం గలవాడన్నారు. పదోన్నతిపై బదిలీ అవుతున్న సందర్భంగా ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసరాజుతో పాటు వెంకటనారాయణ, సాయినాథ్, బాసిత్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అక్రమాల 'ఫంక్షన్ హాల్'పై వార్డు సభ్యుల సమరం!

-స్థానిక ఏన్నికల్లో ఏన్నికల నియమావళి తుంగల తొక్కారు
-పదవీ బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే ఫిర్యాదుల పర్వం
-ఎస్.వి.ఫంక్షన్ హాల్ నిర్మాణం అక్రమాలపై విచారణకు డిమాండ్
-నిబంధనలకు పాతర.. పన్నుల ఏగవేతలో రికార్డు
-తెరపైకి అప్పటి పంచాయతీ 2016 లో పనిచేసిన కార్యదర్శి 'కిషన్ రావు' అవినీతి భాగోతం?
-అధికార పార్టీ నేత కావడంతో అధికారుల వణుకు!
-జిల్లా ఉన్నతాధికారులకు చేరిన విషయం
-ఈ విషయంలో ప్రజా ప్రతినిధుల అండదండలు



**భిక్కనూరు డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండల కేంద్రంలో గల ఎస్వీ ఫంక్షన్ హాల్ నిర్మాణంలో పర్మిషన్ లేకుండా ఫంక్షన్ హాల్ టెక్స్ వాసులలో జాప్యం జరిగిన విషయం అందరికీ తెలిసిన విషయమే, సదరు వ్యక్తి స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు, ఎన్నికల నియామలి ప్రకారం వ్యక్తి తన గృహం కు సంబంధించిన పన్ను పూర్తిగా చెల్లించి పంచాయతీ అధికారి ద్వారా నో డ్యూ సర్టిఫికేట్ తీసుకొని నామినేషన్ దాఖలు చేస్తారు, ఈ విషయంలో ఎన్నికల నియమావలి పద్ధతి లో పాటించలేరని సర్వత్ర వ్యక్తం అవుతుంది, ఇంత పెద్ద ఫంక్షన్ హాల్ కు పూర్తి పర్మిషన్ లేకుండా ప్రభుత్వానికి రావాల్సినటువంటి పన్నులు బకాయి ఉన్నప్పటికీ సదర్ వ్యక్తికి నో డ్యూ సర్టిఫికేటు ఏ విధంగా జారీ చేశారు, ఎన్నికల నియమావళి అతిక్రమించి నడిపించారని చెప్పి సర్వత్ర వ్యక్తం అవుతుంది, ఈ విషయంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా బాధ్యత రహితంగా వ్యవహరించారు, ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు,కానీ పక్షపాత ధోరణిలో ప్రభుత్వంకు రావాల్సిన ఆదాయాన్ని గండికోడుతూ నడిపిస్తున్న విధానం గ్రామ ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికల నియమావళి ఉన్నప్పటికీ నియమావళి పాటించకుండా తుంగలో తొక్కారు అని నిర్వహించాల్సిన బాధ్యతలు అధికారులు సక్రమంగా నిర్వహించలేదు దీంట్లో మతలాబు ఏంటి ఈ విషయంలో లోతుగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు, దీనికి సంబంధించిన అధికారులను వెంటనే ఎన్నికల నియమాలు ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు, భిక్కనూరు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే, గజ్జె వేణు, రాజు సభ్యులు అవినీతిపై యుద్ధం ప్రకటించారు. గ్రామంలోని వివాదాస్పద ఎస్.వి. ఫంక్షన్ హాల్ నిర్మాణంలో జరిగిన భారీ అక్రమాలను వెలికితీయాలని డిమాండ్ చేస్తూ ఉన్నతాధికారులకు రాతపూర్వక ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది.

**-అనుమతులు తక్కువ.. నిర్మాణం ఎక్కువ!**

వార్డు సభ్యుల ఫిర్యాదు ప్రకారం.. సదరు ఫంక్షన్ హాల్ యజమాన్యం నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేసింది. 2016 లో అనుమతి తీసుకునే సమయంలో కాగితాల్లో తక్కువ వైశాల్యం చూపించి, వాస్తవానికి అంతకు రెట్టింపు స్థాయిలో భారీ కట్టడాన్ని నిర్మించారు. కేవలం నిర్మాణంలోనే కాకుండా, ప్రభుత్వానికి చెల్లించాల్సిన 'అనుమతి రుసుము' సైతం చెల్లించకుండానే భవనాన్ని పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఏటా పంచాయతీకి కట్టాల్సిన ఆస్తి పన్నులను కూడా ఎగ్గొడుతూ పంచాయతీ ఖజానాకు గండి కొడుతున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-సెక్రటరీ కిషన్ రావు హయాంలోనే అక్రమాలు?**

ఈ అక్రమ నిర్మాణాల వెనుక అప్పటి పంచాయతీ కార్యదర్శి కిషన్ రావు పాత్రపై బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ సమయంలో బాధ్యతల్లో ఉన్న కిషన్ రావు, నిబంధనలను పట్టించుకోకుండా యజమాన్యంతో చేతులు కలిపి భారీగా అవినీతికి పాల్పడ్డారని వినికిడి. ఉన్నతాధికారుల తనిఖీలు లేకుండా మేనేజ్ చేయడంలోనూ, అక్రమ నిర్మాణానికి సహకరించడంలోనూ అప్పట్లో పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

**-రాజకీయ బలం.. అధికారుల భయం**

ఫంక్షన్ హాల్ యజమాని అధికార పార్టీకి చెందిన కీలక వ్యక్తి కావడం, ప్రస్తుతం మండల స్థాయిలో ఒక ముఖ్యమైన హోదాలో ఉండటంతో అధికారులు అటువైపు కన్నెత్తి చూడ్డానికి కూడా భయపడుతున్నారు. అధికార పార్టీ నేత అండదండలతోనే నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా, క్షేత్రస్థాయి అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**విచారణ జరిగేనా?**

కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులు ఏకతాటిపైకి వచ్చి ఫిర్యాదు చేయడంతో ఇప్పుడు బంతి ఉన్నతాధికారుల కోర్టులో ఉంది. "గ్రామ అభివృద్ధికి రావాల్సిన పన్నులను ఎగ్గొట్టి, అక్రమంగా నిర్మించిన వారిపై చర్యలు తీసుకునే వరకు వదిలేది లేదు" అని వార్డు సభ్యులు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు సహకరించిన నాటి కార్యదర్శిపై, నిబంధనలు ఉల్లంఘించిన యజమానిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఇసుక లారీల నుండి మా గ్రామాన్ని రక్షించాలని తహసీల్దార్ , ఎస్సై కి ఫిర్యాదు





-కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చింతల శ్యాంసుందర్ రెడ్డి.

**వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 25 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో ఇసుక లారీల రాకపోకలతో గ్రామంలోని మద్రివాడ ప్రాంతంలో మంచినీటి సరఫరా చేసే పైప్లైన్లు ధ్వంసం అవుతాయని, అలాగే గ్రామంలోని ఇసుక లారీల అతివేగంతో రాకపోకలతో, గ్రామంలో రైలు వెళుతున్నట్లు గ్రామస్తులు శబ్ద, వాయు కాలుష్యంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారని, శ్వాసకోశ వ్యాధులతో, దగ్గు, దమ్ము, జలుబుతో బాధపడుతూ, జ్వరంతో రోగాల బారిన పడుతున్నారని,రాబోవు ఎండాకాలంలో మంచినీటి తీవ్రత ఏర్పడుతుందని, ఊటూరు క్వారీ నుండి మామిడాలపల్లి గ్రామం గుండా వెళ్లే ఇసుక లారీలను నియంత్రించాలని, మిగతా క్వారీలకు వెళ్లే ఇసుక లారీలతో గ్రామంలో భయానక పరిస్థితులతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, కావున వెంటనే ఇసుక లారీలను వరుసలో క్రమబద్ధీకరించాలని, అధిక వ్యయంతో వెళ్లడం వల్ల, మూల మలుపు వద్ద రోడ్లు ధ్వంసమై వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చింతల శ్యాంసుందర్ రెడ్డి తహసిల్దార్ అనుపమ రావు కు, ఎస్సై ఆవుల తిరుపతి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఈలో సిరువోరు వాహినికి పీహెచ్డీ

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగం పరిశోధక విద్యార్థిని సిరువోరు వాహిని డాక్టరేట్ (పీహెచ్డీ) పట్టాకు అర్హత సాధించారు. "డీప్ న్యూరల్ నెట్వర్క్ను ఉపయోగించి క్లౌడ్ కంప్యూటింగ్లో ఆప్టిమైజ్డ్ షెడ్యూలింగ్ కోసం ఇంటెలిజెంట్ లోడ్ బ్యాలెన్సింగ్" అనే అంశంపై ఆమె పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. అపర్ణ మార్గదర్శకత్వం వహించారని ఆమె గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పెద్దస్థాయి క్లౌడ్ వాతావరణాల్లో డైనమిక్ పనిభారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఎదురయ్యే కీలక సవాళ్లకు ఈ పరిశోధన ప్రాయోగిక పరిష్కారాలను సూచించిందని డాక్టర్ అపర్ణ పేర్కొన్నారు. డీప్ లెర్నింగ్, రీఇన్ఫోర్స్మెంట్ లెర్నింగ్ పద్ధతులను వినియోగించి మూడు స్థాయిలతో కూడిన తెలివైన లోడ్ బ్యాలెన్సింగ్ఎ ఫ్రేమ్వర్క్ను డాక్టర్ వాహిని ప్రతిపాదించినట్లు తెలిపారు. దీని ద్వారా పనిభార అంచనా, వనరుల వినియోగ సామర్థ్యం, శక్తి పొదుపు, సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడుతాయని వివరించారు. క్లౌడ్సిమ్ ద్వారా నిర్వహించిన విస్తృత అనుకరణల్లో ప్రతిస్పందన సమయం, శక్తి వినియోగం వంటి అంశాల్లో ఇప్పటికే ఉన్న విధానాల కంటే స్పష్టమైన మెరుగుదలలు కనిపించాయని తెలిపారు. డాక్టర్ వాహిని సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించిన సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



# సర్పంచ్, ఉప సర్పంచ్ ను సన్మానించిన విలేకర్లు

ముధోల్:25డిసెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ మేజర్ గ్రామపంచాయతీ కి ఇటీవలే నూతనంగా సర్పంచ్ గా షబానా ఎజాజోద్దీన్, ఉప సర్పంచ్ గా కోరి లావణ్య సాయినాథ్ లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. దీంతో గురువారం ముధోల్ ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సర్పంచ్, ఉప సర్పంచ్ ను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, ఉప సర్పంచ్ లు



మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అందరి సహకారంతో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చాతరాజు



దుర్గప్రసాద్, సభ్యులు సునీల్,రాహుల్,పవన్, శరత్,బషీర్,నగేశ్,ముఫ్తీ, గంగా రెడ్డి తో పాటు తదితరులున్నారు

# అటల్ బిహారీ వాజ్‌పేయీ గొప్ప పరిపాలన దక్షుడు

-అయన ఆశయాలకు అనుగుణంగానే మోదీ పాలనా

-ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి

సంగారెడ్డి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ గొప్ప పరిపాలన దక్షుడని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతి ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయం లో వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధానమంత్రిగా పని చేసిన సమయంలో ప్రపంచంలోనే గొప్ప నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారని తెలిపారు. వాజ్‌పేయీ ఆశయాలను నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారని వెల్లడించారు. భవిష్యత్తు తరాలకు వాజ్‌పేయీ చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో నవ శకానికి వాజ్‌పేయీ నాంది పలికారని తెలిపారు. కార్గల్ యుద్ధంలో సైనికులకు అండగా నిలిచి పాకిస్థాన్పై విజయానికి కృషి చేశారన్నారు. ఆయన ప్రధాని గా పనిచేసిన సమయంలో గ్రామీణ సడక్ యోజన ద్వారా మారుమూల పల్లెలకు కూడా రహదారులను అందించారని అన్నారు. దేశంలో నదుల అనుసధానం, అందరికి ఉచిత విద్య, లాంటి



ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. అజాత శత్రువు గా, గొప్ప రాజకీయ నాయకుడిగా నేటి తరం నాయకులకు వాజ్‌పేయీ ఎప్పటికి ఆదర్శమన్నారు.

# జన్నారంలో కాంగ్రెస్ ‘ఆపరేషన్ ఆకర్ష్’: కండువా కప్పుకున్న కీలక సర్పంచులు

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 25:

జన్నారం మండల రాజకీయాల్లో కీలక మార్పు చోటుచేసుకుంది. స్థానిక సంస్థల ప్రతినిధులు అధికార కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతుండటంతో మండలంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. అభివృద్ధి మంత్రమే లక్ష్యంగా పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు భారీగా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు.

**ఎమ్మెల్యే బొజ్జు సమక్షంలో భారీ చేరికలు**

గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు సమక్షంలో వివిధ గ్రామాల నేతలు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.

**పార్టీలో చేరిన ప్రముఖులు వీరే:**

వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మెస్రం రాజ్ కుమార్, ఉప సర్పంచ్ సిపెల్లి రాజన్న కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మొర్రిగూడ సర్పంచ్ తాళ్లపెల్లి విజయతో పాటు ఆమె అనుచర వర్గం కూడా పార్టీలో చేరారు.

**అభివృద్ధి చూసే కాంగ్రెస్‌లోకి..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నేతలు ముందుకు వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సర్పంచుల చేరికతో ఆయా గ్రామాల్లో పనులు మరింత వేగవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



**మండల రాజకీయాల్లో కొత్త జోష్**

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజఫర్ ఖాన్ నేతృత్వంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గత కొంతకాలంగా మౌనంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇప్పుడు చురుగ్గా మారుతోంది. "ప్రజల పక్షాన నిలబడి పనిచేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుంది" అని ముజఫర్ ఖాన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్తగా చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. మరికొన్ని గ్రామాల సర్పంచులు కూడా ఎమ్మెల్యేతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం, దీనిని బట్టి చూస్తే రానున్న రోజుల్లో జన్నారంలో కాంగ్రెస్ మరింత బలోపేతం కానుందని స్పష్టమవుతోంది.

# గొర్రెలు,మేకల శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ చింత రవి

దేవరుప్పుల, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామంలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెల మేకల శిబిరం ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ చింత రవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గొర్రెల మేకల పెంపకం దారులకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. 800 గొర్రెలు,250 మేకల కు నట్టల మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింత రవి మాట్లాడుతూ గొర్రెలు మేకల లో ఏలిక పాములు, బద్దేపురుగులు,లివర్ ఫ్లూ మొదలగు అంతర్ పరాన్న జీవుల వల్ల అనేక అనార్థాలు సంభవించి గొర్రెలు,మేకల పెంపకం దార్లు సుమారు 30 శాతం ఆదాయం కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెల మేకలకు తాగించి రైతులు లబ్ది పొందాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎనిమిది వందల యాభై గొర్రెలు 250 మేకలకు నాటాల మందు పంపిణీ చేసినట్టు పశు వైద్యాధికారి డాక్టర్ శిల్ప తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చింత లక్ష్మయ్య, చింత లక్ష్మీ, శ్రీను, మరాఠీ మల్లేశ్, బిళ్ళ యాదవ రెడ్డి, తాళ్లపెల్లి మహేశ్, కంచర్ల మల్లేష్, నర్సింహా, తాటిపెల్లి



ఉప్పలయ్య, సోమయ్య, శ్రీను, మరాఠీ యాదగిరి, బెజాటి సోమయ్య, చిందాల.యాదగిరి,చిందాం చిన్న మల్లయ్య, మరాఠీ కుమార్ ,కెమిడి సోమయ్య, ఎల్లబోయిన భిక్షపతి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలు

-తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

కామారెడ్డి, డిసెంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలని,అవి ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన విలువలను బోధిస్తాయని కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ అన్నారు కామారెడ్డి పట్టణంలోని ముత్యంపేట్ మరియు,కామారెడ్డి, కాకతీయ నగర్,చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఇందుప్రియ గారు మాట్లాడుతూ,ప్రేమ,క్షమ, సేవ, త్యాగం వంటి యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతి,ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కుల,మత, వర్గ భేదాలు లేకుండా అందరూ మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ పండుగ మానవాళికి ఆశ,ఆనందం, పరస్పర గౌరవం అనే సందేశాన్ని అందిస్తుందని అన్నారు. అంతకుముందు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ప్రజల సుఖసంతోషాలు,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్లు యేసుక్రీస్తు జన్మ మహత్యాన్ని, ఆయన బోధనల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో, తాజా మాజీ



మున్సిపల్ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్, శంకర్ రావు, చాట్ల వంశీ, సలీం,గడ్డమీది మహేష్, రంగ రమేష్, నర్సుల్ల మహేష్, బండారి శ్రీకాంత్, పందు శ్రీకాంత్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా

-నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్...



సదాశివపేట డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

పద్మశాలిలఅభివృద్ధికి తన వంతు కృషి ఉంటుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని చేనేత సహకార సంఘం కార్యాలయంలో పట్టణ పద్మశాలి సేవా సమాజం. చేనేత సహకార సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ అధ్యక్షుడు మేకల జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. పద్మశాలి కుల బాంధవులు అందరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ. పద్మశాలిల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు రానున్న పురపాలక సంఘం ఎన్నికల్లో పద్మశాలీ కులబాంధవులనుగెలిపించుకోవాలన్నారు.ఎల్లవేళలాఅందరికీ అందుబాటులో ఉంది తన వంతు నిస్వార్ధ సేవలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ స్వామి. సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పెర హరి హర కిషన్. అంబటి విశ్వనాథం. కోట రవీందర్. అడ్డ గట్ల మనోహర్. చిల్వర్ వెంకటేశం. రవికుమార్. గుజ్జరి ఆంజనేయులు. చింత చంద్రశేఖర్. పట్టణంలోని అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కుల బాంధవులు పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ముధోల్:25డిసెంబర్(తెలంగాణ పత్రిక)

ఏసు క్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే క్రిస్మస్ వేడుకలను ముధోల్ మండల వ్యాప్తంగా క్రైస్తవులు గురువారం ఘనంగా నిర్వహించారు. ముధోల్ మండల కేంద్రంలోని మన్నే ప్రార్ధన మందిరంతో పాటు మండలంలోని విట్టోలి సీలో యము ప్రార్థన మందిరం,తరోడా, రువ్వి, ఎడ్బిడ్ గ్రామాల్లోని చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయాన్నే స్నానమాచరించిన క్రైస్తవులు కొత్త దుస్తులు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీంతో చర్చిలన్ని క్రైస్తవులతో కిటకిటలాడాయి. వేకువజామున ఐదు గంటలకు మొదటి ఆరాధనతో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆయా చర్చిల ఫాస్టర్లు దైవ సందేశాన్ని క్రైస్తవ భక్తులకు అందించారు. ఏసు క్రీస్తు బోధనలు, ఆయన త్యాగం, మానవాళికి ఇచ్చిన సందేశాలపై ప్రసంగించారు. గీతాలాపణలు, బైబిల్ పారాయణతో చర్చిలు మారుమ్రోగాయి. ఏసు క్రీస్తు జన్మోత్సవాన్ని స్మరించుకుంటూ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం ప్రపంచమంతటా విస్తరించాలని ప్రార్థించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ప్రజలందరిపై ఏసుక్రీస్తు కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటు క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముధోల్ మండల సర్పంచ్ ల కార్యవర్గం ఎన్నిక



ముధోల్:25డిసెంబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గకేంద్రమైన ముధోల్ మండల సర్పంచ్ ల సంఘం కార్యవర్గాన్ని బిజెపి సర్పంచ్ ల ఎన్నికల ఇంచార్జ్ పట్టిపురం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల సర్పంచ్ ల సంఘం గౌరవ అధ్యక్షుడు ఆత్మస్వరుప్ (మచ్కల్), అధ్యక్షులుగా కల్లేడ కిష్టయ్య( బోరిగాం), ఉపాధ్య క్షులుగా దుమానాయక్ (ఎడ్ బిడ్ తాండ ), ప్రధానకార్యదర్శి బోమ్మెల గంగాధర్ (రాంటేక్ ), కోశాధికారి అప్పల రాజు (గన్నోర), మౌనిక మహేందర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. దీంతో నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను మండల బీజేపీ సర్పంచ్ ల ఎన్నికల ఇంచార్జీ పట్టేపూరం మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు కల్లేడ కిష్టయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రాంచందర్ రెడ్డి ,నక్క మల్లేష్, గణేష్ యాదవ్,కరిపే రమేష్ , మలింగిలక్ష్మి గంగాధర్,మైత్రి నారాయణ, నాయకులు లక్ష్మినారాయణ, విఠల్ రావు, ధర్మపురి శ్రీనివాస్,లడ్డు పోతన్న,బోరిగాం సాయి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్


# పలు గ్రామాలలో జీవాలకు నట్టల మందుల పంపిణి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని ముస్తఫానగర్ దమ్మన్నపేట, గ్రామాలలో గురువారం రోజున మేకలు గొర్రెలకు ఉచిత నట్టాల నివారణ మందులను పశు వైద్యాధికారి రామానుజదాస్ పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పశువుల పెంపకం దారులు ఉచిత నట్టాల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఆయా గ్రామాల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయా గ్రామాలకి చెందిన గొర్రెల మేకల పెంపకం దారుల జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేశారు ఈ కార్యక్రమంలో ముస్తఫానగర్ సర్పంచ్ బండ సుకన్య-దేవయ్య యాదవ్ సంఘ మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఉప సర్పంచ్ శివంది దేవయ్య కంటే స్వామి శ్రీశేలం రాజు మల్లయ్య పశు వైద్య సిబ్బంది భానుచందర్ పలువురు గొర్రెల మేకల కాపారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన బైక్ ఇరువురి యువకులకు తీవ్ర గాయాలు



కామారెడ్డి ,డిసెంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం గజ్జ నాయక్ తండ వద్దఆగి ఉన్న లారీని బైక్ ఢీ కొట్టిన ప్రమాదం లో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. వివరాల్లోకి వెళ్లితే కామారెడ్డి జిల్లామాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామ శివారులో ని సిద్దిపేట రహదారి పై మూత్ర విసర్జన కై లారిని రోడ్డు పక్కన డ్రైవర్ నిలిపాడు. మాచారెడ్డి క్రాస్ రోడ్డు( గజ్యానాయక్ తండా) నుంచి లచ్చాపేట కు బైక్ పై వస్తున్న అదే గ్రామానికి చెందిన మిరిదొడ్డి అజయ్, జక్కుల సాయి అనే యువకులు ఆగి ఉన్న లారిని ఢీ కొట్టారు. లారి టైర్ కు ఆ ఇద్దరిలో ఎవరిదో విరిగిన బొక్క గుచ్చుకోవడన్ని బట్టి చూస్తే.. వారు అతివేగంగా బైక్ నడుపుతున్నట్టుగా స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. లారి, బైక్ ను మాచారెడ్డి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# సంగారెడ్డి జిల్లా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలోఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

సంగారెడ్డి డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి పట్టణంలోని వివిధ ఏసుక్రీస్తు మరియు క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇలాంటి అప్పుడు పండుగ వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి ఏసుక్రీస్తు బోధనలు స్మరించుకుంటూ శాంతి ప్రేమ, సోదర భావం సందేశాన్ని ప్రయోగం తెలియజేశారు. క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజల ఐక్యతతో కలిసి పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి. విజేందర్ రెడ్డి. డాక్టర్ శ్రీహరి, కొండల్ రెడ్డి, మండల వరలక్ష్మి, మోహన్, కొండల్ రెడ్డి వేణుగోపాల్, చేర్యాల ప్రభాకర్ మాజీ కౌన్సిలర్. మాజీ కార్యకర్తలు పార్టీకి సంబంధించిన కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. క్రిస్మస్ అంటే అందరికీ పండగే క్రిస్మస్ అంటేనే ప్రపంచ దేశాల్లో అతిపెద్ద పండుగ అని నమ్ముతుంటారు కానీ మన ఏరియాలో తక్కువ శాతం మంది ఉన్నారు కాబట్టి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటారు. అలాంటప్పుడు అందరూ సోదర భావంతో మెలగాలని ఎలాంటి దేశభౌతికమైన కక్షలు లేకుండా జరుపుకోవాలని ఆయన తెలియజేశారు.

# మత్తు మందులకు బానిస అవుతున్న సమాజం?

-గంజాయి రవాణా వెనుక ఎవరు?
-సమాధానాల్లేని ప్రశ్నలతో ప్రజల్లో ఆందోళన

అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 25, తెలంగాణ పత్రిక.

ఇటీవలి కాలంలో మత్తు పదార్థాలు , ముఖ్యంగా గంజాయి వ్యాప్తి సామాన్య ప్రజల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. గ్రామం గ్రామంగా గంజాయి లభ్యత పెరుగుతోందన్న ఆరోపణలు, వరుసగా జరుగుతున్న భారీ పట్టివేతలుడ ఇవన్నీ చూస్తుంటే “ఇంత పెద్ద స్థాయిలో ఈ మత్తు పదార్థాలు ఎవరి సహకారం లేకుండా ఎలా రవాణా అవుతున్నాయి?” అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మత్తు పదార్థాల రవాణా వెనుక ఎవరు?

గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేస్తున్న వారు ఎవరు?

ఈ అక్రమ వ్యాపారంలో నియోజకవర్గ పరిధిలోని వ్యక్తులు, మధ్యవర్తులు, లేదా పెద్దస్థాయి నెట్‌వర్క్‌లు ఉన్నాయా?

అనే అనుమానాలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి.

ఎక్కడి నుంచి వస్తోంది? ఎటువైపు వెళుతోంది?

భారీ మొత్తాల్లో పట్టుబడుతున్న గంజాయి

ఎక్కడి నుంచి వస్తోంది?

ఏ మార్గాల ద్వారా తరలుతోంది?

చివరకు ఎవరి చేతుల్లోకి చేరుతోంది?

అనే అంశాలపై స్పష్టమైన సమాచారం బయటకు రాకపోవడం ప్రజల్లో సందిగ్ధతను పెంచుతోంది. “పావలా వంతెనలా” చిన్నచిన్న చోట్లు కాకుండా, పూర్తి స్థాయి నెట్‌వర్క్ పనిచేస్తోందన్న భావన బలపడుతోంది.

వందల కోట్ల గంజాయి పట్టివేతలు ఆందోళనకర పరిస్థితి

గడిచిన కొన్ని నెలల కాలంలోనే సుమారు 200 నుంచి 300 కోట్ల రూపాయల విలువైన గంజాయి పట్టుబడినట్లు వార్తలు వస్తుండటం, ఈ సమస్య ఎంత తీవ్రమైందో చెప్పకనే చెబుతోంది. ఇది కేవలం కొన్ని ప్రాంతాలకు పరిమితం కాకుండా, గ్రామ గ్రామాల్లోకి గంజాయి విస్తరిస్తోందన్న ఆరోపణలకు నిదర్శనంగా ప్రజలు భావిస్తున్నారు.




పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రుల భయం

ఈ పరిస్థితి తల్లిదండ్రులను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది.

“మా పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు? బయట సమాజంలో వారికి ఎలాంటి ప్రమాదం పొంచి ఉంది?”

అనే అనుమానాలు ప్రతి ఇంట్లోనూ వినిపిస్తున్నాయి.

సమాధానాల్లేని ప్రశ్నలు

ఇంత భారీ స్థాయిలో అక్రమ వ్యాపారం ఎలా కొనసాగుతోంది?

దీని వెనుక ఉన్న అసలైన సూత్రధారులు ఎవరు?

చిన్నపాటి వ్యక్తులనే పట్టుకుంటున్నారా? లేక పెద్దచేపలు తప్పించుకుంటున్నాయా?

ఇలాంటి ప్రశ్నలు ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే మిగిలిపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.

కఠిన చర్యలు అవసరం

మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టాలంటే

రవాణా మార్గాలపై కఠిన నిఘా

అక్రమ వ్యాపారంలో ఉన్న అసలు దోషులను గుర్తించడం

యువతను మత్తు నుంచి దూరం పెట్టే అవగాహన కార్యక్రమాలు

అత్యవసరంగా అమలు చేయాలన్న డిమాండ్ ప్రజల నుంచి వినిపిస్తోంది.

మత్తు మందులు కేవలం వ్యక్తిని కాదుడ కుటుంబాన్ని, గ్రామాన్ని, సమాజాన్నే నాశనం చేస్తాయి.

ఇకైనా పాలకులు, అధికార యంత్రాంగం గట్టి చర్యలు తీసుకుని సమాజాన్ని ఈ ముప్పు నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఒడిశా ఎన్ కౌంటర్ మృతుల్లో సీసీ సభ్యుడు

-నల్లగొండ జిల్లా వాసి పాక హనుమంతు అలియాస్ గణేష్ మృతి
-ఆయనపై రూ. 1.10 కోట్ల రివార్డు

చండూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 25

-ఒడిశా రాష్ట్రంలో కంధమల్ జిల్లాలో ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఐదుగురు మావోయిస్టుల్లో ఓ అగ్రనేత కూడా ఉన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు, ఇడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శి పాక హన్మంతు అలియాస్ గణేశ్ ఉయికె (69) పోలీస్ అధికారులు తెలిపారు. ఆయనపై రూ. 1.10 కోట్ల రివార్డు కూడా ప్రదర్శన. మరో రాయగఢ్ ఏరియా కమిటీ సభ్యుడు బారి అలియాస్ రాకేశ్, మరొకరిని అమృతంగా గుర్తించామన్నారు. బారి తలపై రూ. 22 లక్షలు, అమృత తలపై రూ. 1.65 లక్షల రివార్డు కార్యక్రమం. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉంది. ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్లు కొనసాగుతున్నాయని, మరిన్ని బలగాలను మోహరించామని ఏడీజీ సంజీబ్ పాండా చెప్పారు. భద్రతా సిబ్బందిని చంపిన అనేక కేసుల్లో గణేష్ మోస్ట్ వాంటెడ్గా ఉన్నారు.

నల్గొండ జిల్లా చండూరు మండల వాసి

తెలంగాణలోని నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పాక హన్మంతు.. 1982లో నల్లగొండ డిగ్రీ కాలేజీలో చదువుతున్న సమయంలో ఏబీవీపీ నాయకుడు హత్యకు పాల్పడ్డాడు. ఈ కేసు నిందితుల్లో హన్మంతు పేరును పోలీసులు చేర్చారు. దీంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లి అప్పటి పీపుల్స్ వార్లో చేరారు. దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఛత్తీస్ గఢ్, ఒడిశా సరిహద్దుల్లో కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న ఆయన ఎదురుకాల్పుల్లో మృతి చెందారు. ఈ ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి భద్రతా బలగాలు రెండు ఇన్సాస్. ఒక .303 రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన న్ను ఒడిశా పోలీస్ డీఐజీ (ఆపరేషన్స్) అఖిలేశ్వర్ సింగ్, కంధమాల్ ఎస్పీ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. సుమారు 23 బృందాలు ప్రస్తుతం కంధమాల్, గంజం సరిహద్దు అడవులను జల్లెడ పడుతున్నాయి.



కేవలం రెండు రోజుల క్రితమే 22 మంది మావోయిస్టులు డీజీపీ ముందు లొంగిపోయిన ఈ వరుస ఎన్ కౌంటర్లు మావోయిస్టు పార్టీని మరింత బలహీనపరుస్తున్నాయి. 2026 మార్చి నాటికి దేశాన్ని నక్సల్ రహితంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఈ దాడులు కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టం చేశారు.

# జిల్లారేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి, డిసెంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పరిధిలోని రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాయకోటి రాజన్న ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ రేషన్ డీలర్లకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే జూన్ జూలై ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నవంబర్ డిసెంబర్ 7 నెలల కమిషన్ డబ్బులు రాకపోవడంతోని రేషన్ డీలర్ తీవ్రమైన ఆర్థిక పరంగాను మానసికపరంగానూ తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు ప్రతి రేషన్ డీలర్లు రూము కిరాయిలు హమాలి చార్జీలు బియ్యం జోకే వ్యక్తులకు గాని డబ్బులు లేక వారికి చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కావున మా యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి త్వరగా తీసుకువెళ్లి ద్వారా వచ్చే కమిషన్ డబ్బులను త్వరగా ఇప్పించగలరని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాయకోటి రాజన్న ని కోరుతూ త్వరగా డబ్బులు ఇప్పియాలని మల్లారెడ్డి కోరారు.

జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షునిగా మల్లారెడ్డి

కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షునిగా దోమకొండ మండల కేంద్రానికి చెందిన మన్నె మల్లారెడ్డి ఎన్నికయ్యారు. రేషన్ డీలర్ సమస్యల కోసం తాను కృషి చేస్తానని మల్లారెడ్డి తెలిపారు. జిల్లా కమిటీలో అవకాశం ఇచ్చినందుకు జిల్లాలోని డీలర్లు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# క్రిస్మస్ వేడుకల్లో హాజరై శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కొండపలుకుల సందీప్ రావు




తెలంగాణ పత్రిక డిసెంబర్ 25 జగిత్యాల జిల్లా ప్రతినిధి

ధరూర్ గ్రామం లో గల చర్చ్ లో క్రిస్మస్ వేడుకలకు హాజరు అయి క్రైస్తవ సోదరా సోదరిమనులకు శుభాకాంక్షలు తెలిపి పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి కేకు కటింగ్ లో పాల్గొన్న జగిత్యాల అర్బన్ మండల ఎతీం యువజన విభాగం అధ్యక్షులు కొండపలుకుల సన్నీత్ రావు చర్చి ఫాదర్ సతీష్ అబ్దుల్ అలీ లక్ష్మణ్ గణేష్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు





-ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్ డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక ):-

భారతరత్న,భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగానీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అదేవిధంగా వారు మాట్లాడుతూ,భారత రాజకీయాల్లో అజరామరుడిగా నిలిచిన మహానేత అటల్ బిహారీ వాజ్పేయి దేశ సమగ్ర అభివృద్ధి కోసం అనేక సంస్కరణలకు నాంది పలికిన గొప్ప దూరదృష్టి గల నాయకుడని అన్నారు.కుల,మత,వర్గ భేదాలు లేకుండా అందరినీ కలుపుకుని వెళ్లిన నాయకత్వం ఆయనకే చెల్లుతుందన్నారు.దేశ భద్రత,మౌలిక వసతుల అభివృద్ధి,సువర్ణ చతుర్భుజ రహదారి ప్రాజెక్ట్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలతో భారతదేశాన్ని ప్రపంచ పటంలో గౌరవ స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు.యువత అటల్ బిహారీ వాజ్పేయి గారి జీవితం,ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అటల్ గారు చూపిన మార్గంలో నడుస్తూ భారతీయ జనతా పార్టీ ప్రజల సంక్షేమం,దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉగాది ఎల్లప్ప,సెన్సార్ బోర్డ్ సభ్యులు అప్పారావు,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఎర్రవెల్లి సత్యనారాయణ,గోవింద చారి,వస్పరి వెంకటేష్,మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత,పార్వతి,సుజాత,యు శక్తి సింగ్,మర్రి మధుసూదన్ రెడ్డి జంగారెడ్డి,వెంకట్రెడ్డి,తోట వెంకటనారాయణ,ఓంకార్,ప్రవీణ్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# క్రిస్మస్ వేడుకల్లో సౌహార్ద సందేశం

-కేశప్పగూడెంలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమం

అశ్వరావుపేట ఆర్ సి,డిసెంబర్ 25, తెలంగాణ పత్రిక,

క్రైస్తవుల ప్రధాన పండుగ క్రిస్మస్‌ను పురస్కరించుకుని కేశప్పగూడెం గ్రామపంచాయతీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశప్పగూడెం నూతన సర్పంచ్ సోడెం భారతి, ఆమె భర్త రాంబాబు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు కేశప్పగూడెం, రాజానగరం, భీమునిగూడెం గ్రామాలకు చెందిన చర్చిల పాస్టర్లు శాలువాలతో ఘనంగా సత్కరించి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆహ్వానం పలికారు.

**సౌహార్దానికి ప్రతీకగా కార్యక్రమం**

మతాలకు అతీతంగా గ్రామంలో ఐక్యత, సోదరభావం పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నూతన సర్పంచ్ సోడెం భారతి పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులను గౌరవించడం ద్వారా గ్రామ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని పాస్టర్లు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. చర్చిలలో కేక్ కట్ చేసి వేడుకల ఆరంభం ఆయా చర్చిలలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రైస్తవ సోదరులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. నూతన సర్పంచ్ విధివిధానాలు సర్పంచ్ సోడెం భారతి మాట్లాడుతూ, “గ్రామ అభివృద్ధి మతాలతో కాదుడ ప్రజలతో సాధ్యమవుతుంది. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, సమన్వయంతో పాలన సాగించడమే నా విధానం” అని స్పష్టం చేశారు. గ్రామంలో అన్ని పండుగలను సమానంగా గౌరవిస్తూ, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా గ్రామపంచాయతీ పాలన కొనసాగిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల్లో హర్షం నూతన సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన



తక్కువ కాలంలోనే సౌహార్ద వాతావరణాన్ని నెలకొల్పుతూ ముందుకు సాగుతుండటంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని వారు పేర్కొన్నారు.

## విద్యార్థులకు పలు వస్తువులను అందజేసిన అమెరికన్ తెలుగు అసోసియేషన్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం కేజీ టు పీజీ ప్రాంగణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో సౌండ్ సిస్టమ్, సైన్స్ పరికరాలు, విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆట అధ్యక్షులు చల్ల జయంత్, సతీష్ రామసహాయం రెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ కోమటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, హెచ్ ఎం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మల్లుగారి నర్సాగౌడ్, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, ఎం ఈ ఓ గంగారామ్, నర్మాల సర్పంచ్ అర్చన, ఆట ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ

-మండల పశు వైద్య అధికారి ఆధ్వర్యంలో....

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 25.

కోటగిరి పొతంగల్ మండలంలోని వల్బాపూర్ దోమలేడ్గి టాక్లి గ్రామాలలో జీవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పశువులకు ఉచితంగా నట్టల నివారణ మందులను ఆయా గ్రామాల సర్పంచులు పంపిణీ చేశారు. మూడు గ్రామాలకు కలిపి 1000 జీవాలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని మండల పశువైద్య అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమలేడిగి సర్పంచ్ దేవిక, టాక్లీ సర్పంచ్ పద్మావతి వల్బాపూర్ సర్పంచ్ పుష్పావతి విట్టల్ పటేల్ ఉపసర్పంచ్లు వరుణ్ భీమ్రావు సురేఖ సాయిలు వల్బాపూర్ కురుమ సంఘ అధ్యక్షులు శంకర్ గోపాలమిత్ర తుకారం పశుమిత్ర రాజేష్ అటెండర్ సతీష్ జీవాల పెంపకం దారులు ఆయా గ్రామాల ప్రజలు వివిధ గ్రామాల జీవాల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలు కుటుంబానికి అండగా నిలిచిన దామాల రవి

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ది 25/12/2025 : ఖమ్మం పట్టణ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం బైముత్కా భద్రమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అభిమాని మరియు బెల్లం వేణు అనుచరుడు 59వ డివిజన్ బి.ఆర్.యస్ పార్టీ. మాజీ అధ్యక్షులు దామాల రవి వారి కుటుంబాన్ని పరామ్మించి. కార్యక్రమానికి ఆర్థిక సహాయం 5.000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. దామాల రవిలి వారి కుటుంబాన్నీ ఓదార్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబానికి బి.ఆర్. యస్ పార్టీ మరియు నేను అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని వారికి ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని



అందించారు. ఈ కార్యక్రమంలో 59 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లూరి మధుబాబు, అనబత్తుల వెంకటేశ్వర్లు, మద్దెల ఉపేందర్, నాగటి బిక్షం వెంపటి సంతోష్ బత్తుల రవి, మరపాక కరుణాకర్, కొట్టే పాపారావు, జాల కోటయ్య, బత్తుల వెంకన్న,బత్తుల యేసు. నాగంటి గురుమూర్తి, షేక్



నాగులమీరా, పసుపులేటి కృష్ణ, మద్దెల ఉదయ్, చిటిక వినయ్, షేక్ అంజాద్, మట్టపల్లి ఉదయ్,వెలుపుల మల్లి కార్జున్ పెండ్రా ప్రసాద్. బండి కార్తీక్. తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ

ఆమనగలు డిసెంబర్ 25తెలంగాణ పత్రిక



గురు స్వామి గంటి నరసింహా స్వామి నివాసంలో అయ్యప్ప కొండ గురుస్వామి ఆచారి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో గురు స్వామి నరసింహా నివాసంలో హరిహర పుత్రుడు మణికంఠునికి పూజా కార్యక్రమం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజ, పంచామృతాభిషేకం, కుంకుమ చందన పసుపు భస్మా భిషేకలను నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణ కీర్తనలతో మారబోగింది. అయ్యప్ప కొండ అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ పరవశించిపోయారు. అనంతరం మెట్ల పూజ చేసి మహా మంగళారతుతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప కొండ గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, శివ స్వాములు ఎక్వాయిపల్లి. గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 25:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండల కేంద్రంలో రాయినిపాలెం గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈరోజు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతు బాంధవుడు ప్రజలు మెచ్చిన జననేత మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల చర్చిలకు క్రిస్మస్ కేక్ మరియు పాస్టర్లకు డ్రెస్ లు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచి చిలకల మురళి యాదవ్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల రాముల యాదవ్ మంద రవి వార్డు నెంబర్ గజ్జి ఆనందు కాంగ్రెస్ నాయకులు చిలకల శ్రీను, డీలర్ పాతకోటి వేణు, పాస్టర్సు ఏర్పుల సర్వయ్య, రాయినిపాలెం గ్రామ యువకులు భారీ ఎత్తున పాల్గొని రాయి నీ పాలెం గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకులు పంపిణీయడం జరిగినది. బి.ఎల్.ఆర్ బ్రదర్స్ కలిసి పంపిణి చేయడం జరిగింది.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

-పద్మశాలి నేత చాగల్ల నరేంద్రనాథ్



పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్25:(తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో ఉన్న పద్మశాలీలు,రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని పద్మశాలి ముద్దుబిడ్డ చాగల్ల నరేంద్ర నాథ్ అన్నారు.గురువారం రోజు హైద్రాబాద్ మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో పద్మశాలి మేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనకబడ్డ మన పద్మశాలి బిడ్డలు రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలని అన్ని రంగాలలో రాణించాలని హితవు పలికారు. అనంతరం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులుగా పోటీ చేసి ఓడిన మెదక్ జిల్లా పాపన్నపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లందేశీ శ్రీనివాస్ ను శాలువా మెమెంటోతో ఘనంగా సన్మానించారు. పద్మశాలంతా ఒక్క తాటిపైకి వచ్చి మన కులానికి చెందిన వ్యక్తిని గెలిపించే విధంగా పనిచేస్తే ఓటమి లేకుండా ఉండేదనీ,అందుకు వ్యతిరేకంగా పనిచేసిన కలుపు మొక్కలను ఏరి పారేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములు,జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన పద్మశాలి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## “ క్రిస్మస్ సందర్భంగా సర్పంచులకు సన్మానం“




సదాశివనగర్, డిసెంబర్25(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలం దగ్గి గ్రామంలో గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా నూతనంగా సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్లను సన్మానం చేయడం జరిగింది.తిమ్మాజివాడి సర్పంచ్ భవాని,ఉప సర్పంచ్ రవీందర్,ఉత్నూర్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ రాజయ్య,వార్డ్ మెంబర్ గణేష్ వజ్జపల్లి సర్పంచ్ రాధాబాయి–శ్యామ్ రావు,ఉప సర్పంచ్ నర్సయ్య గారిని,వార్డ్ మెంబర్ హరీష్ రావు,శ్రీనివాస్ గౌడ్,తుక్కోజీవాడి సర్పంచ్ సంగరావు,ఉప సర్పంచ్ రాజారాం,దగ్గి సర్పంచ్ సంజీవ రెడ్డి,ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డిని పాస్టర్ అమోస్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.అనంతరం క్రిస్మస్ సంబరాలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.ది

## సదాశివనగర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సదాశివనగర్, డిసెంబర్25(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి గురువారం మండల కేంద్రంలో 6.50 లక్షల విలువైన చెక్కులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రేవంత్ రెడ్డి నిలిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.కార్యక్రమంలో సిడిసి చైర్మెన్ ఈర్షదుద్దీన్,మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి,రుపేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లింగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ది

## ప్రపంచానికే ఒక దిక్సూచి వాజ్ పేయి

–సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్షులు దుమాల అభివర్ణన

–బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ 101 వ జయంతి




సిరిసిల్ల టౌన్ డిసెంబర్25 (తెలంగాణ పత్రిక )

వాజ్పేయి దేశానికే కాదు ప్రపంచానికి ఒక దిక్సూచిగా నిలిచారని ఆయన పాలన కొన్ని తరాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందని పేర్కొన్నారు సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్షులు దుమాల శ్రీకాంత్. సిరిసిల్ల పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పాయ్ 101వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులతో పాటు బిజెపి నేతలు పాల్గొని వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నేటి ప్రధాని నరేంద్ర మోడీ వంటి నాయకులకు వాజ్పాయ్ ఆదర్శప్రాయుడని భారతదేశానికి ఇవన్నీ తెచ్చిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. నీతికి న్యాయానికి మారుపేరుగా నిలిచిన అటల్ జీ , ఆయన జీవితము పాటించిన రాజకీయ విలువలు నేటి ప్రతి కార్యకర్తకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఆ మహనీయుడు చూపిన బాటలోనే తామంతా ప్రయాణిస్తామని సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఆయన సేవలు చిరస్మరణీయమని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రామ్ ప్రసాద్, సీనియర్ నాయకులు గూడూరు భాస్కర్, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, కొండ నరేష్, మోర శ్రీహరి,అంకారపు రాజు, కాంబోజు శ్రీధర్ దేవరాజు, మోర రవి, రమేష్ చారి, తాటిపాముల సత్యం, పోశెట్టి, దేవేందర్, ప్రతాప్, వడ్నాల శేఖర్, మొగిలి రాజు, గాలి శ్రీనివాస్ , దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 28-29 న జరిగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలి

–గాదె ఇన్నయ్య ను వెంటనే విడుదల చేయాలి

వీణవంక ప్రతినిధి,డిసెంబర్ 25( తెలంగాణ పత్రిక )

వీణవంక మండల కేంద్రంలో గురువారం ఈనెల 28 29న హైదరాబాద్ లో జరిగే, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగోవ మహాసభల కరపత్ర లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లగౌడ్ మాట్లాడుతూ... ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమకారుడు భారత్ బచావో జాతీయ నాయకుడు గాదె ఇన్నయ్య పై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా కేసు పెట్టి అరెస్ట్ చేయడాన్ని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటీ పక్షాన ఖండిస్తున్నామని ,వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు .ఈ సందర్బంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష సాధన ఉద్యమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ క్రియాశీల పాత్ర నిర్వహించిందని ,మలిదశ ఉద్యమ సందర్భంలో తెలంగాణ జన సభ, తెలంగాణ ఐక్యకార్యాచరణ కమిటీ గా ఆ తర్వాత 2009 డిసెంబర్ ప్రకటన వచ్చి వెనుకకు వెళ్ళిన సందర్భంలో 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్, ఆకుల భూమయ్య, ప్రజాస్వామిక ఉద్యమకారుల నేతృత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ గా ఆవిర్భవించింది. ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణే లక్ష్యంగా పోరాడాలని ,పార్లమెంటు బిల్లు ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తామని, అందుకోసం నిరంతర పోరాటం అవసరమని గుర్తించి, అనేక ఉద్యమ శక్తులను, సంఘాలను ,విద్యార్థి ఉద్యమాలను ఏకతాటిపైకి తెచ్చి, ఊరు, వాడ తిరిగి తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ముందు వరుసలో ఉండి నడిపిందని, అందుకోసం తెలంగాణ ప్రజా ఫ్రంట్, జనసభ నుండి మొదలుపెడితే తెలంగాణ రాష్ట్రం సహకారం అయ్యేవరకు, ఆ తర్వాత కూడా అనేక త్యాగాలకు సిద్ధపడుతూ, బెల్లి లలిత, కనకాచారి, ఆకుల భూమయ్య, పులి మామిడి మద్దిలేటి, ఇలా ఎందరినో కోల్పోయిన కూడా, ప్రజల ఆకాంక్ష అయిన ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమాన్ని కాపాడుకుంటూ వచ్చిందని ,రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా తెలంగాణ ఉద్యమంలో భాగమైన మౌలిక ఆకాంక్షల ,హక్కుల సాధన కోసం, నిరంతరం ఇక్కడ ప్రభుత్వాలను నిలదీసి, పోరాడుతున్న సందర్భంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొంది. చివరకు గత ప్రభుత్వం టీపీఎఫ్ పై నిషేధాన్ని విధించి ,రాష్ట్ర కమిటీ నాయకులపై కేసులు పెట్టి నెలలు, సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధించింది. అయినా కూడా నిర్బంధాన్ని ఎదిరించి ,తిరిగి నిలబడి శక్తిని కూడగట్టుకొని, ప్రజలకోసం పోరాడుతుంది. ఈ సందర్భంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిసెంబర్ 28, 29న హైదరాబాదులో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభలను జరుపుకుంటున్న సందర్భంగా, ప్రజలు, ప్రజాసామిక వాదులు మేధావులు, రచయితలు పాల్గొని తెలంగాణ ప్రజాస్వామిక హక్కుల పోరాటంలో ముందు నడవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లా గౌడ్ ప్రధానకార్యదర్శి అయిందాల అంజన్న, రాంచేందర్, అరవింద్, శంకర్, శివ, కుమార్,రవి,రమేష్, భద్రయ్య, లింగయ్య,హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయిలో అర్వపల్లి నవోదయ విద్యార్థి ప్రతిభ

జగిత్యాల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక,డిసెంబర్ 26

జాతీయ స్థాయి క్రీడల్లో జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండల్ అర్వపల్లి గ్రామానికి చెందిన నవోదయ విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. ఎలిపెద్ది బుచ్చిరెడ్డి లావణ్య దంపతుల ప్రతమ పుత్రిక హర్షిని ట్రిపుల్ జంప్ పోటీల్లో జాతీయ స్థాయిలో 10వ స్థానాన్ని సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.తెలుగురాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల స్థాయిలో నెంబర్ వన్ స్థానం సాధించిన శ్రీహర్షిని, జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి తన ప్రతిభను చాటుకుంది. నవోదయ విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న ఆమె క్రీడల పట్ల చూపుతున్ననిబద్ధత, కృషి ఈ విజయానికి కారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు శ్రీహర్షినిని ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీహర్షిని సాధించిన ఈ విజయం గ్రామ యువతకు ప్రేరణగా నిలుస్తుందని గ్రామానికి చెందిన యువకులు, ప్రజలు తెలిపారు.



## యేసుక్రీస్తు చూపిన మార్గం మానవాళికి అనుసరణీయం

– రెవరెండ్ శ్రీనివాస్ సాప

కామారెడ్డి ,డిసెంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో క్రిస్మస్ వేడుకలను గురువారం క్రిస్టియన్లు ఘనంగా జరుపుకున్నారుదోమకొండ మండలం లోని సంగమేశ్వర గ్రామంలో గురువారం గుడ్ ఫ్రూట్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ శ్రీనివాస్ సాప మాట్లాడుతూ యేసు క్రీస్తు పుట్టిన రోజును ప్రపంచ ప్రజలు జరుపుకునే ప్రత్యేకమైన పండుగని, యేసు క్రీస్తు పుట్టిన రోజు ప్రజలందరికీ సంతోషం కలగజేసే ప్రపంచ పండగ అని అన్నారు. యేసు క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని ఆయన అన్నారు . ఆయన బోధలు ఆయన చూపిన మార్గం మానవాళి నీ మనుషులుగా, మానవతా విలువలు కలిగి మనుషులంతా బ్రతకాలని తెలియజేసే మార్గమని తెలిపారు. మానవ విలువలు నేర్పిన ఆయన బోధనలు అనుసరిస్తే మనిషిని మనిషిగా ప్రేమించే గుణం అలవాటు ఉందన్నారు. మానవతా విలువలు నేర్పిన, మనుషులను ప్రేమించిన మానవతా విలువలు కలిగిన మహనీయుడని ఆయనను కీర్తనలు పాడి కొనియాడారు. రక్షించే ప్రభువు అని ఆరాధించారు. అందుకే యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అని బోధ చేశారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాప పవిత్ర, గాయత్రి జ్ఞాన్ కుమార్ , పుట్ట కమల మోహన్ రెడ్డి బట్ట మరియమ్మ రామచంద్రం, సదుగు రేబికా రాజు, ప్రసాద్, రాజయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అంచనూర్, గొడ్డుముకుల, సీతారాంపల్లి ముత్యంపేట్, అంబర్పేట్, చింతామణి పల్లి, గ్రామాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి.





## సి సి రెడ్డి కాన్వెంట్ క్రిస్మస్ వేడుకలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

–రావెళ్ళ కృష్ణారావు తో మంత్రి మాట ముచ్చట



కోదాడ : డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలోని సిసి రెడ్డి కాన్వెంట్ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ ఉన్న కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలకరించి మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణపవరం సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్యను సన్మానించిన బాల్యమిత్రుడు




కోదాడ: డిసెంబర్ 25(తెలంగాణ పత్రిక)

గణపవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన బల్గూరి స్నేహ దుర్గయ్య నివాసంలో బాల్యమిత్రుడు రామలక్ష్మీపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి శాలువా, బొకేతో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ నా బాల్యమిత్రుడు దుర్గయ్య సతీమణి స్నేహ గణపవరం గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిన్ను నమ్మి ఓట్లు వేసిన గ్రామ ప్రజల నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జవాజి నాగేశ్వరరావు, సానికొమ్ము తరుణ్ రెడ్డి, కొండా ధనమూర్తి, అమరగాని లక్ష్మయ్య, పోశం శ్రీను, ముసిని శ్రీను, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మెదక్ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,25 (తెలంగాణ పత్రిక):

మెదక్ పట్టణంలోని ప్రసిద్ధ మెదక్ చర్చ్‌లో పాస్టర్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పాల్గొన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శాంతి, సౌభ్రాతృత్వం, సమాజ హితం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభు యేసు క్రీస్తు ప్రేమ, త్యాగం, క్షమాభావం అనే మహోన్నత విలువలను ప్రపంచానికి అందించిన మహానుభావుడని తెలిపారు. యేసు క్రీస్తు బోధించిన శాంతి, సేవ, సోదరభావం నేటి సమాజానికి



అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆ ఆదర్శాలను ఆచరిస్తూ మత సామరస్యాన్ని కాపాడుతూ శాంతియుత జీవనం సాగించాలని ఆకాంక్షించారు. అనంతరం చర్చ్ ప్రాంగణంలో



భక్తులతో సాదరంగా ముచ్చటించి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం భక్తులలో ఆనందం, ఉత్సాహాన్ని నింపింది.

# అమరవీరుల త్యాగాల స్ఫూర్తిగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలి

-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

-అమరవీరులు సిరిబొమ్మల లక్ష్మినారాయణ, కత్తి సాంబయ్య ల 36వ వర్ధంతి

నర్సంపేట /దుగ్గొండి డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో దోపిడి పాలకులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను చేపట్టి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. దుగ్గొండి మండలంలోని రేబల్లె గ్రామంలో అమరవీరులు కామ్రేడ్ సిరిబొమ్మల లక్ష్మీనారాయణ కత్తి సాంబయ్యల 36వ వర్ధంతి సందర్భంగా ప్రదర్శన నిర్వహించి వారి స్థూపం వద్ద పూలమాలలు వేసి ఎర్రజెండా ఆవిష్కరించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సభలో గాదగోని రవి మాట్లాడుతూ ప్రస్తుత దోపిడి సమాజంలో రాజకీయాలు విలువలను కోల్పోయి వ్యాపారంగా మార్చి వేశారని ప్రజాసేవ అనేది కమర్షియల్ గా మారిందని నీ క్రమంలో ప్రజలందరికీ చెందాల్సిన సంపద కొద్దిమంది అనుభవిస్తూ కష్టజీవులకు కనీస అవసరాలు తీరడం లేదని ఆందోళన వ్యక్తం



చేశారు. ఎంతోమంది అమరవీరులు సమసమాజ స్థాపన కోసం తమ జీవితాన్ని త్యాగం చేసి భవిష్యత్తుకు బంగారు పునాదులు వేసిన ఆచరణలో అమలుకాకుండా పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. అమరవీరులు కామ్రేడ్ సిరి బొమ్మల లక్ష్మీనారాయణ కత్తి సాంబయ్యలు అసెంబ్లీ టైగర్ ఓంకార్ బాటలో నడిచి తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి ఆదర్శంగా నిలిచారని వారి అడుగుజాడల్లో సమ సమాజ స్థాపన కోసం రాజకీయ విలువల కోసం ప్రజా పోరాటాలను నిర్మించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి కుసుంబ బాబూరావు వంగల రాగ సుధా నాగెల్లి కొమురయ్య మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం గ్రామ మాజీ సర్పంచులు మహమ్మద్ హుస్సేన్ గిసాపాక కొమురయ్య గ్రామ నాయకులు పేర బోయిన ఐలోని గటికే కోటేశ్వర్ పకీడచంద్రావు చేరాలు లాల్ సాబ్ గటికే మొగిలి మెరుగు సుధాకర్ వార్డు సభ్యులు సిరిబొమ్మల సుమలత, రాజా సాహెబ్ అమరవీరుల కుటుంబ సభ్యులు సిరి బొమ్మల సుధాకర్ భాస్కర్ కొమురమ్మ కుసుంబ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగను కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా జరుపుకున్న కరాటే వేణు

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 25 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

ఖమ్మం నగరంలోని స్థానిక రమణ గుట్ట ప్రాంతంలో ఉన్న తన స్వగృహంలో కరాటే వేణు క్రిస్మస్ పండుగను అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. క్రైస్తవ లోకానికి అత్యంత పవిత్రమైన క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ వాతావరణంలో సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా కరాటే వేణు తన అమ్మానాన్నలకు ఆశీస్సులు తీసుకుంటూ, తమ్ముడు కుటుంబ సభ్యులతో కలిసి పండుగ శుభాకాంక్షలను పరస్పరం పంచుకున్నారు. ఇంటి ఆవరణ మొత్తం క్రిస్మస్ అలంకరణలతో, వెలుగుల కాంతులతో, పండుగ సందడితో మురిసిపోయింది.



కుటుంబ సభ్యుల మధ్య సంతోషం, ప్రేమ, ఐక్యత స్పష్టంగా కనిపించింది. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, త్యాగం, సేవ అనే విలువలను గుర్తు చేస్తుందని కరాటే వేణు ఈ సందర్భంగా తెలిపారు.



కుటుంబంతో కలిసి పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని, మానసిక ప్రశాంతతను ఇస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి పండుగలను సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యతతో, సోదరభావంతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులంతా పాల్గొని క్రిస్మస్ పండుగను మరపురాని జ్ఞాపకంగా మార్చుకున్నారు.

# ఘనంగా బస్వాపూర్‌లో క్రిస్మస్ వేడుకలు

-ప్రేమ, సేవల సందేశంతో సంతోషభరిత వాతావరణం

భిక్కనూరు,డిసెంబర్ 25 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )

భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలోని బాప్టిస్ట్ చర్చి ప్రాంగణంలో క్రిస్మస్ పర్వదినాన్ని గ్రామస్తులు విశేష ఉత్సాహంతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే చర్చి ఆవరణ అందంగా పూలు, వీధిదీపాలు, వెలుగులతారలతో అలంకరించబడింది. బాలబాలికలు,యువత, మహిళలు కొత్త బట్టలు ధరించి యేసు కదలి జన్మదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలతో కార్యక్రమం ప్రారంభమయింది. చర్చి పాస్టర్ బైబిల్ వాక్యాలు చదివి క్రిస్మస్ ఆత్మను వివరించారు. "ప్రేమ, క్షమ, సహనం ఇవే క్రిస్మస్ ఇచ్చే నిజమైన బహుమతులు" అని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో కాండిల్ ప్రాసెషన్ నిర్వహించగా,



గ్రామ వీధులు భక్తి భావంతో కళకళలాడాయి.ఈ సందర్భంగా జరిగిన ముఖ్య కార్యక్రమానికి ప్రత్యేక ఆతిథ్యంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి హాజరయ్యారు.వారిని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతనూరి సిద్ధరాములు,మండల యువజన కాంగ్రెస్ నాయకులు రామగల్ల బాబు, మిద్దె లోకేష్, మామిడి చెందు, గోల్కొండ ఏల్లం, ఫాదర్ జాన్సన్ ఘనంగా సన్మానించారు.ప్రధానంగా అతిథి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, "క్రిస్మస్ పర్వదినం మన సమాజంలో ప్రేమ, ఐకమత్యం, సేవాభావం వ్యాప్తి చెందే శుభసందర్భం. అందరం కలసి సమాజ అభివృద్ధి కోసం పనిచేయాలి" అన్నారు. అలాగే మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, "యేసు క్రీస్తు జీవితం మనకు చూపిందీ దయ, సేవ, శాంతి మార్గం. ఈ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో మంచితనాన్ని నాటాలి" అని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక యువత కీర్తనాలు ఆకట్టుకున్నాయి. ఆ తరువాత క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరూ పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాల్గొన్న వారికి బైబిల్ పుస్తకాలు, క్రిస్మస్ చాక్లెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమాన్ని విజయవంతానికి యువకుల సంఘం, చర్చి కమిటీ సభ్యులు, మహిళా సంఘం విశేష సహకారం అందించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని క్రిస్మస్ పర్వదినాన్ని హర్షోత్సాహాలతో జరుపుకున్నారు.

# ఏడుపాయల్లో నూతన క్యూ లైన్ ప్రారంభం

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్25(తెలంగాణ పత్రిక):

తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో గురువారం రోజు నూతన క్యూ లైన్ ప్రారంభమైంది. బుకింగ్ కౌంటర్ ను హైద్రాబాద్ బాలానగర్ కు చెందిన దాత క్రాంతి సుమారు రూ.60 వేలతో అమ్మవారికి బహుకరించగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,పల్లె సాయిబాబా,బ్రాహ్మచారి,దీపక్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా బండారు నాగరాజు



కోదాడ : డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక)

కార్మిక రైతు పరిరక్షణ సమితి (కేఆర్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడిగా బండారు నాగరాజును గురువారం సూర్యాపేట పట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కేఆర్పీఎస్ గౌరవ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి ఉత్తర్వులు జారీచేసి తనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారు నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు, రైతులు విద్య, ఉపాధి సంక్షేమ పథకాలు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కమిటీలు నియమించి కేఆర్పీఎస్ బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో కేఆర్పీఎస్ నాయకులు నకిరేకంటి నవీన్, మురళి, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ గ్రామాన్ని అభివృద్ధి లో ఆదర్శంగా నిలపాలి



కామారెడ్డి, డిసెంబర్ 25, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అభివృద్ధి పథంలో ఉన్న గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని కామారెడ్డి జిల్లాబిబిపేట మండలంలోని జనగామ యూత్ సభ్యులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్లను కోరారు. గురువారం జనగామ సర్పంచి మట్ట శ్రీనివాస్, ఉప సర్పంచ్ పాత స్వామీలను జనగామ యూత్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్లు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయడమే కాకుండా, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బోదాస్ సాయికుమార్, శ్రీకాంత్ గౌడ్, డాకురి తిరుపతి, వడ్ల కృష్ణ, కైరం కొండ అశోక్, పిట్ల పరశు రాములు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులకు సన్మానం



సదాశివనగర్, డిసెంబర్25(తెలంగాణ పత్రిక):

పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికలో విజయం సాధించిన ఉపసర్పంచ్,వార్డు సభ్యులను కల్వరాల మాజీ ఎంపీటీసీ జయశ్రీ రమేష్ రావు శాలువాలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సభ్యులు గ్రామ అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు.

## గంభీరావుపేటలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పాటు పలు గ్రామాలలో క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ క్రిస్టమస్ పండుగ



శాంతి, ప్రేమ, కరుణ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుంది పలు ప్రార్థన మందిరాలలో పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేసి ఒకరిని ఒకరు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు, యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత అందించిన నాగారపు దేవేందర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కట్ట శ్రీనివాస్ రోజువారి పెయింటింగ్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు ఇతని భార్య కొద్ది సంవత్సరాల క్రితం మరణించగా పిల్లలు చిన్న వయసు కావడంతో కుటుంబ భారాన్ని దినసరి కూలీతో నెట్టుకొస్తున్నాడు ఇతనికి ఇటీవల అనారోగ్యంతో శ్వాస తీసుకోవడం ఇబ్బంది కలగడంతో సొంత అన్నా వదిన అప్పులు చేసి హార్ట్ ఆపరేషన్ చేయించారు అసలే రెక్క ఆడితే గాని డొక్కాడని కుటుంబానికి పెద్ద కష్టం రావడంతో పూట గడవడమే భారంగా మారింది ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానికుడు నాగారపు దేవేందర్ మనస్సు చెల్లించి బాధలో ఉన్న కుటుంబానికి తన వంతు సహాయంగా పదివేల రూపాయలతో పాటు 25 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందించారు వారి వెంట పిట్ల బాబు పిట్ల నర్సింలు ఉన్నారు స్థానికులు దేవేందర్ చూపిన మానవత దృక్పథానికి అభినందిస్తున్నారు

## క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక డిసెంబర్ 25



క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులకు శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ కిస్మిస్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. దయామయుడు గాను కరుణామయుడు గాను ఆరాధన అందుకునే గొప్ప దైవం క్రీస్తు యేసు అని ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రిస్టమస్ పండుగ జరుపుకొని ఎంతో పవిత్రంగా భావిస్తారని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. క్రీస్తు యేసు చూపిన మార్గంలో పయనించే ప్రేమ కరుణ త్యాగం శాంతి వంటి లక్షణాలను అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు.

# కొల్లూరులో దారుణం తల్లికుమారుడి హత్య

-మరో వ్యక్తికి తీవ్ర గాయాలు






డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక:

సంగారెడ్డి జిల్లా కొల్లూరు మండలం జ్యోతిరావు పూలే కాలనీలో సోమవారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. తల్లి చంద్రకళ (30), ఆమె కుమారుడు రేవంత్ (14) హత్యకు గురయ్యారు. అదే ఘటనలో తీవ్ర రక్తగాయాలపాలైన మరో వ్యక్తి శివను చికిత్స కోసం స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే కొల్లూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్‌తో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నారు. మృతులు చంద్రకళ, రేవంత్‌లు అమరచింత మండలం వనపర్తి జిల్లా వాసులుగా పోలీసులు గుర్తించారు. గాయపడిన శివ మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతడు వృత్తిరీత్యా క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక విచారణలో చంద్రకళకు, గాయపడిన శివకు మధ్య అక్రమ సంబంధం ఉన్నట్లు పోలీసుల అనుమానం. నాలుగు రోజుల క్రితమే చంద్రకళ తన కుమారుడు రేవంత్‌తో కలిసి తెల్లాపూర్‌కు వచ్చినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని పేర్కొన్నారు.

## ఓడిపోయిన వార్డ్ మెంబర్ అభ్యర్థి ప్రవర్తనకు నిరసనగా జిపి ముందు చీరలు బీరు థమ్సప్ బాటిళ్లు వదిలి వెళ్ళిన ఓటర్లు

కామారెడ్డి , డిసెంబర్ 25,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



నన్ను గెలిపిస్తామంటే బీర్లు పంచినచీరలు ఇచ్చినతమ్సప్, స్ప్రైట్ బాటిళ్లు ఇచ్చాను. అన్ని తీసుకుని తాగి నన్ను ఓడించారు' అంటూ రాయలేని భాషలో బూతు పురాణం అందుకుంది ఓడిన వార్డు మెంబర్ అభ్యర్థి. దీంతో చిర్రెత్తుకొచ్చిన ఓటర్లు బీర్లు, చీరలు, తమ్సప్, స్ప్రైట్ బాటిళ్లతో గ్రామ పంచాయతీ ముందు నిరసన తెలిపారు.
ఈ ఘటన కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలం ఉప్పలవాయి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాబవ్వ రెండో వార్డు నుంచి పోటీ చేశారు. ఎన్నికలలో గెలవడానికి అందరి మాదిరిగా ఆమె కూడా ఓటర్లను ఆకట్టుకునేందుకు బీర్లు, మహిళలకు చీరలు, థమ్సప్, స్ప్రైట్ బాటిళ్లు పంపిణీ చేసింది. తీరా ఎన్నికల్లో ప్రత్యర్థి అభ్యర్థి గెలుపొందారు. దాంతో ఫ్రస్టేషన్కు గురైన బాబవ్వ వారం రోజుల నుంచి వార్డు ఓటర్లను ఇష్టానుసారంగా పరుష పదజాలంతో దూషిస్తోంది. ఆవిడ మాటలను భరించలేని వారిని ఓటర్లు బాగోవ ఇంటికి వెళ్లి నిలదీసిన ఆమె నుంచి ఎలాంటి స్పందన లేకపోయింది గురువారం కూడా ఆమె తన నోటికి పని చెప్పడంతో ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆమె పంపిణీ చేసిన చీరలు బీర్లు థమ్సప్ స్ప్రైట్ పార్టీలను తీసుకొని వచ్చి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పడే నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వార్డ్ ఓటర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో తమకు ఆమె పంచిన చీరలు బీర్లను పంచాలని అడగలేదని అప్పుడు ఇచ్చి ఇప్పుడు ఓటమి చెంది ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు ఇంటికి వెళ్లి అడిగితే సమాధానం ఇవ్వ లేదని
అందుకే గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు విషయం కాస్త పోలీసులకు చేరడంతో రామారెడ్డి ఎస్సై రాజశేఖర్ గ్రామానికి చేరుకొని నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలను సముదాయించే ప్రయత్నం చేయగా పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్ సమీపంలో బాటిల్స్ పెట్టేసి వెళ్లిపోయారు.

# గ్రామ పాలకవర్గం అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

- రాజు మహేశ్వరి ల పై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉంది
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూర్: డిసెంబర్ 25, (తెలంగాణ పత్రిక):





గ్రామ అభివృద్ధిలో నూతన పాలకవర్గం భాగస్వాముల వ్వాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా పర్వతగిరి మహేశ్వరి రాజు, పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు దంపతులను ఉపసర్పంచ్, బయ్య పైడి వార్డు సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు అనంతరం ఎమ్మెల్యేను సర్పంచ్ వార్డ్ సభ్యులు శాలువా పూల బోకెలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గతంలో సర్పంచిగా పనిచేసిన వారిని తిరిగి ఎన్నుకోవడం అనేది జరగదని పర్వతగిరి రాజు పై గ్రామ ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని ఆయన పేర్కొన్నారు. నూతన పాలకవర్గంప్రజలకు బాధ్యతాయుతమైన పాలన అందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ప్రజాల ఆమోదం పొందిన నాయకులను అణచివేసే చర్యలు చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయి అనిఆయనఅన్నారు.ఎన్నికల్లో ఆత్మకూరులో డబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మంచి వ్యక్తికి ప్రాధాన్యత ఇచ్చినారని ఎన్నికల్లో డబ్బులే ప్రాధాన్యత అని తగ్గిన రోజే ప్రజాస్వామ్యంలో అర్థం ఉంటుందని ప్రజా ప్రతినిధులకు బాధ్యత ఉంటుందనిఎమ్మెల్యేఅన్నారుతాను రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆత్మకూరు గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని,గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే ఆత్మకూరు గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా కృషి చేస్తానని, అలాగే ప్రాంతానికి వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ మంజూరైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మూలుగు బిక్షపతి మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకాంత్ గౌడ్ మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేవూరి జలంధర్ రెడ్డిమండల ప్రధాన కార్యదర్శి వెళ్తే వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి గ్రామ కార్యదర్శి శ్వేత వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ఏసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలు

-వ్యాపారవేత్తతిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి

కామారెడ్డి, డిసెంబర్ 25, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)




యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలని,అవి ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన విలువలను బోధిస్తాయని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట్ చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ,ప్రేమ,క్షమ, సేవ, త్యాగం వంటి యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతి,ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కుల,మత, వర్గ భేదాలు లేకుండా అందరూ మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ పండుగ మానవాళికి ఆశ,ఆనందం, పరస్పర గౌరవం అనే సందేశాన్ని అందిస్తుందని అన్నారు. అంతకుముందు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో, పాల్గొని, ప్రజల సుఖసంతోషాలు,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్లు యేసుక్రీస్తు జన్మ మహత్యాన్ని, ఆయన బోధనల ప్రాముఖ్యతను వివరించారు. నూతనంగా గెలుపొందిన సర్పంచులకు కొత్తగా చేర్స్ కుర్చీలు అందించడం జరిగింది. అందుకు కృతజ్ఞతగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, ఆశ బోయిన శ్రీనివాస్ (సర్పంచ్) జనగామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ , కాంగ్రెస్ పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, బిబిపేట్ మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, పనియాల నాగరాజు రెడ్డి కాంగ్రెస్ నాయకులు చర్చి పాస్టర్ జాన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ ప్రపంచానికి శాంతి సందేశం అందించాలి

-క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన
-మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక





రాష్ట్ర ప్రజలకు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఐటి, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ..ఈ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు, క్రైస్తవ సోదర సోదరీమణులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, నిన్న చెన్నారావుపేట మండలం తిమ్మరాయన్ పాడ్ లో జరిగిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని వారు పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు మతాల మధ్య ఐక్యత సామరస్యమే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపని ప్రజలంతా కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడమే నిజమైన అభివృద్ధికి సంకేతమని అన్నారు, ఈ క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర మరియు నర్సంపేట నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు ఆరోగ్యం సమృద్ధి నిండాలని కోరుకుంటూ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటున్నామని, మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు తెలిపారు..

# ఘనంగా సన్మానించిన మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్

కామారెడ్డి,డిసెంబర్ 25,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



ఇటీవల స్థానిక సర్పంచి ఎన్నికలలో గెలుపొందిన కామారెడ్డి జిల్లా సిద్దిపేట మండలం జనగామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, సీతారాం పల్లి సర్పంచును, మరియు నూతన సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా గ్రామ పంచాయతీలకు చైర్స్ కుర్చీలు అందించిన ప్రముఖ వ్యాపార వేత తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డిని దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఘనముగా శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, దోమకొండ మాజీ వ్యవసాయ పరపతి చైర్మన్ పనియాల నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు జాబ్ గ్యారెంటీతో ఉచిత స్కిల్ ట్రైనింగ్

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక డిసెంబర్ 25

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ ఎస్ సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్) రీడింగ్ టన్ ఫౌండేషన్ (క్వాలిటీ) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, శిక్షణ పూర్తైన అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 24-12-2025 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఎంపిక డ్రైవ్‌లో 29 మంది అభ్యర్థులను ఎంపిక చేయగా, మొత్తం 51 మంది యువతి, యువకులు శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. మరింత మందికి అవకాశం కల్పించేందుకు డిసెంబర్ 27, 2025 న ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మరో ప్రత్యేక ఎంపిక డ్రైవ్ నిర్వహించి అదనంగా 50 మంది యువతను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో వేర్‌హౌస్ స్టోర్ కీపర్, సప్లై చైన్ అసోసియేట్, ఎక్స్‌పోర్ట్ఇంపోర్ట్ ఎగ్జిక్యూటివ్ వంటి కోర్సులు ఉండగా, 10వ తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ అర్హత కలిగి 18 నుంచి 27 సంవత్సరాల వయస్సు ఉన్న యువతి, యువకులు అర్హులని తెలిపారు. శిక్షణ అనంతరం నెలకు 13,000 నుంచి 18,000 వరకు జీతంతో ఉద్యోగ



అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితమై స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగి ఉండటంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కూడా ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# వాళ్లు బ్యాడ్ గర్ల్స్ కాదు... గుడ్ గర్ల్స్

**-పేట వాసి ప్రొడ్యూసర్ గా బ్యాడ్ గర్ల్స్ చిత్రం**
**-మహిళా ప్రేక్షకుల నుంచి విశేష ఆధరణ**
**-మొదటి రోజు కిట కిటలాడిన థియేటర్**
**-సమాజానికి మంచి సందేశామిచ్చారంటూ మహిళల కితాబు**

డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

సూర్యాపేట జిల్లాకు చెందిన ఇమ్మడి సోమనర్సయ్య ప్రొడ్యూసర్ గా నిర్మించిన బ్యాడ్ గర్ల్స్ చిత్రం గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల మల్లీ ప్లెక్స్‌లో ప్రదర్శితమైంది. మొదటిరోజే బ్యాడ్ గర్ల్స్ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా పలువురు ప్రేక్షకులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వాసి ఇమ్మడి సోమనర్సయ్య సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను వారికీ జరుగుతున్న అన్యాయాన్ని దుష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి కనువిప్పు కలిగేలా బ్యాడ్ గర్ల్స్ చిత్రాన్ని



నిర్మించారన్నారు. మొదటి రోజు సినిమా చూసిన మహిళా ప్రేక్షకులు వాళ్ళు బ్యాడ్ గర్ల్స్ కాదని గుడ్ గర్ల్స్ అంటూ కితాబు ఇచ్చారు. ప్రస్తుత సమాజానికి ఇలాంటి సినిమా ఎంతో అవసరమని సినిమా ద్వారా మంచి సందేశాన్ని అందించారని అన్నారు. ఇంట బయట చిన్న నుంచి పెద్ద వరకు మహిళలకు ఎలా వివక్షతను ఎదుర్కొంటున్నారో కళ్ళకు కట్టినట్లు చూపించి కన్నీరు తెప్పించారన్నారు. సినిమాలో బ్యాడ్ గర్ల్స్ చెప్పినట్లుగా ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో మహిళలకు ఆత్మరక్షణకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సినిమాకు పాటలు చంద్రబోస్ అందించగా దర్శకత్వం మున్నా చేశారని విజయవంతంగా 100రోజుల వేడుకల చేసుకుంటుందని ప్రేక్షకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు మీలా వంశీ, బచ్చు పురుషోత్తం,రాచకొండ శ్రీనివాస్, వీరవెల్లి విజయ శంకర్ ,మిట్టపల్లి రమేష్, కలకోట లక్ష్మయ్య, రాము, రవి, సోమ సుమన్, సోమా ప్రవీణ్, శివ, రంగారెడ్డిలతో పాటు మహిళా ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారూ.

# జనవరి 4న పటాన్చెరులో ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు

**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా జనవరి 4వ తేదీన జిఎంఆర్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి తరం యువతను ప్రోత్సహించేలా ఈ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిలో వ్యాయామంపై ఆసక్తి పెంపొందించేలా



కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. యువత పెడదారి పట్టకుండా క్రీడలపైన ఆసక్తి పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో మొట్టమొదటిసారి జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఉపేందర్, లియకత్, పృథ్వీరాజ్, శివారెడ్డి, వెంకటేష్, నిర్వాహకులు షకీల్, ఒమర్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు లో ఘనంగా వాజ్ పేయ్ జయంతి వేడుకలు

**-మాజీ ప్రధాని వాజ్ పేయి కి నివాళులు అర్పించిన కూటమి నాయకులు.**

డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

భారతదేశ సుపరిపాలనాధక్షులు మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయి జయంతి వేడుకలు గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గిద్దలూరు మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి కేక్ కట్ చేసి కూటమి నాయకులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాంతం నీతి, నిజాయితీ, నిరాడంబరత, నైతిక విలువలు పాటిస్తూ, భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, పోఖ్రాన్ అణుపరీక్షలు, కార్గిల్ యుద్ధం వంటి సాహోసోపేతమైన నిర్ణయాలతో దేశ కీర్తి ప్రతిష్టలను పెంచిన ధీరోదాత్తుడిగా, స్వర్ణ చతుర్భుజం, సర్వశిక్షా అభియాన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన దార్శనిక నాయకుడు మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని నేడు ఆ మహా నాయకుడి శత



జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, బీజేపీ నాయకులు పిడతల రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, లోక్కు రమేష్, బిల్లా రమేష్, బూనబోయిన చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొజ్జా రంగనాథ్,-ూవీజ డైరెక్టర్ బాదుల్లా, నరసింహులు, పట్టణ మైనార్టీ నాయకులు షేక్ అహ్మద్ బాషా, యూనిట్ ఇన్చార్జ్ బోయిలపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్లు మండ్ల శ్రీను, పాలకవీటి బాలచెన్నయ్య, సయ్యద్ రసూల్, టీడీపీ నాయకులు ఓబిలిబోయిన వెంకటయ్య, ఉలాపు బాల చెన్నయ్య, ఖాతా రామచంద్రారెడ్డి, గిద్దలూరు మద్దిలేటి, జిల్లెల్ల సంపత్ రెడ్డి, మోడీగారి కృష్ణ, దూదేకుల దస్తగిరి, శెట్లెం అనిల్, చిలకల రమణ, తదితరులు పాల్గోన్నారు.




# మను సంస్కృతి దహన్ దివాస్ కార్యక్రమంలో దళితసంఘాలు



డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

ప్రకాశం జిల్లా దర్శి లో గురువారం స్థానిక తూర్పు చౌటపాలెం సంఘం కార్యాలయం ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల కోసం స్వేచ్ఛ సమానత్వం లౌకికవాదం ఆర్థిక సామాజిక రాజకీయంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రతిఒక్కరికి సమాన హక్కులుఉండాలని కోరుకుంటూ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర దళితసేన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో "మను సంస్కృతి దహన్ దివాస్ కార్యక్రమం రాష్ట్రదళితసేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. నవ్యాంధ్ర మాదిగచర్మకారులు, డప్పు కళాకారులు పోరాట సంఘం రాష్ట్రవ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట గోవింద ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ వర్ణ వ్యవస్థ రద్దు, సమాన హక్కులు మహిళ స్వేచ్ఛ మానవ గౌరవం సామాజిక ఫ్రెంచ్ విప్లవం, స్వేచ్ఛ సమానత్వం పరిణామం రాజ్యాంగానికి నాంది మానవ ధర్మం కుల నిర్మూలన వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటాలను గుర్తు చేసుకొని మనుధర్మ ప్రతులను దగ్ధం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత యువకులు నాయకులు పాల్గొన్నారు.

# దర్శి లో ఘనంగా వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాలు



డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

మాజీభారత ప్రధానమంత్రి భారతరత్న అటల్ బీహార్ వాజ్పేయి శత జయంతి ఉత్సవాలు సందర్భంగా దర్శి సబ్ జైల్ లో బిజెపి నాయకులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు ఏపీ రాష్ట్ర శాలివాహన (కుమ్మరి) కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ ముందుగా ఖైదీలకు క్రిస్టమస్ మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ దేశం ఎప్పుడు శాంతి మరియు అభివృద్ధితో ఉండాలని నినాదంతో మరియు ప్రజాస్వామ్యమే ఉత్తమ మార్గమని భారతదేశాన్ని బలంగా తీర్చిదిద్దిన అటల్ బీహార్ వాజ్పేయి కి ఖైదీల మధ్యలో శత జయంతి జరుపుకోవడం ఆనందకరమని కొనియాడారు.ఈ అవకాశం కల్పించిన జైలర్ కోటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైదీలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమశీ లో బిజెపి ఎస్సి నాయకులు ఆంజనేయులు, దర్శి పట్టణ అధ్యక్షులు వల్లభవరపు అమరేశ్వరరావు, శివ కోటాచారి పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



డిసెంబర్ 25 తెలంగాణ పత్రిక

ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలం, పసుపుగల్లు ఎస్సి కాలనిలో గురువారం సాయంత్రం క్రీస్తు జన్మించిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ పండుగ సందర్భంగా దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎస్సి సోదరులు ఏర్పాటు చేసిన కోళాటం కార్యక్రమాన్ని ప్రారంభించి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ జడ్పీటీసీ టిడిపి సీనియర్ నాయకులు వరగాని పౌలు, టిడిపి రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి తాతపూడి తెల్లయ్య, పసుపుగల్లు గ్రామ టిడిపి నాయకులు, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.తదుపరి టిడిపి నాయకులు ఎస్సి సోదరుని నివాసం లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు.